# సాక్షి 24|7

శ్రీకాకుళం

బుధవారం 23-8-2017





భీతి గొల్పుతున్న ఇంటిలోనే నివాసం ఉంటున్న ఓ కుటుంబం



- ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారుల వెనుకంజ
- బిల్లులు రావడం లేదని ఆందోళన
- గత ఏడాది మంజూరైన ఇళ్లు 12,500
- ఇంకా ప్రారంభం కానివి 1472
- గ్రౌండింగ్ కాని ఇళ్ల లబ్ధిదారులకు నోటీసులు
- అర్హుల ఎంపికలో అక్రమాలపై ఆరోపణలు

# ఇల్లు కట్టిచూడు..!




శ్రీకాకుళం పాతబస్టాండ్:

ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులు విపత్కర పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇళ్లు కేటాయించినా కట్టుకోలేకపోతున్నారు. పథకం మంజూరులో జాప్యం, నిర్వహణలో లోపాలు, సకాలంలో బిల్లులు విడుదల చేయకపోవడంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి వెనుకంజ వేస్తున్నారు. వాస్తవానికి టీడీపీ అధికారంలోకి వచ్చాక రెండేళ్ల పాటు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు. గత ఏడాది 2016-17 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 12,500 ఇళ్లను మంజూరు చేశారు. వాటిలో నియోజకవర్గానికి 1250 వంతున కేటాయించారు. కేటాయింపులు

- మిగతా 2లో▶

## పోలీసుల అదుపులో 'గంజాయి' ముఠా

- ఎస్పీ ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

3లో▶



## సీసీ రోడ్ల పేరుతో దోపిడీ

- అచ్చెన్న అనుచరుల జేబుల్లోకి పేదల డబ్బులు
- నవరత్నాల సభలో ధర్మాన, తమ్మినేని

11లో▶

# నిరసన గళం

- యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా
- బ్యాంకింగ్ సంస్కరణలను అడ్డుకుందాం
- నినాదాలు చేసిన బ్యాంక్ ఉద్యోగులు

సూర్యమహల్ కూడలి వద్ద మానవహారం చేస్తున్న పలు బ్యాంకుల ఉద్యోగులు



శ్రీకాకుళం అర్బన్: బ్యాంకింగ్ సంస్కరణలను అడ్డుకుందామని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రతినిధులు డిమాండ్ చేశారు. సంస్కరణల ప్రమాదం నుంచి బ్యాంకులను కాపాడుకుందామంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బ్యాంకింగ్ సంస్కరణల ముసుగులో జరుగుతున్న దాడి నుంచి ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్యాంకింగ్ రంగ వ్యవస్థకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మంగళవారం యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎఫ్‌బీయూ ప్రతినిధులు కె.సి.హెచ్.వెంకటరమణ, బి.శ్రీనివాసులు మాట్లాడుతూ

- మిగతా 2లో▶

## ప్రైవేటు పాఠశాలల బంద్ రేపు

**శ్రీకాకుళం అర్బన్:** ప్రైవేటు యాజమాన్యాలపై విద్యార్థి సంఘాలు జరుపుతున్న దౌర్జన్యాలకు నిరసనగా ఈ నెల 24వ తేదీన ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం(అపుస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటరావు, పి.శ్రీకాంత్ తెలిపారు. శ్రీకాకుళంలోని అపుస్మా సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రమాదవశాత్తు, అనుకోని సందర్భాలలో పాఠశాలల్లో జరిగే దుర్ఘటనలకు యాజమాన్యాలను బాధ్యులను చేస్తూ దాడులకు పాల్పడడం హేయమైన చర్యగా పేర్కొన్నారు.

## భరత మాతకు కుంకుమ పూజలు

- వైభవంగా ఆలయ 11వ వార్షికోత్సవం




సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు (ఇన్‌సెట్లో భరత మాత)

**కవిటి:** మండలంలోని సీహెచ్ కపాసుకుద్దిలో భరత మాత ఆలయం 11వ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయం అర్చకులు స్వామి నిరంజన్ ఆధ్వర్యంలో భరత మాతకు సుప్రభాత సేవ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సామూహిక కుంకుమ పూజల్లో గ్రామానికి చెందిన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక కళాకారులతో ఏకాహం భజన కాలక్షేపం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారయువత, భరత మాత పూజా కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిపారు.

## భూ సేకరణ వేగవంతం

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంట్‌కు సంబంధించి భూ సేకరణ వేగవంతంగా, సజావుగా సాగేలా చూడాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. అణు విద్యుత్ ప్లాంట్ భూ సేకరణపై తన చాంబర్‌లో మంగళవారం అధికారులతో సమీక్షించారు. వివాదాలకు తావులేకుండా సజావుగా భూ సేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొవ్వాడ గ్రామంలో ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూములు వేరు చేయాలని, వాస్తవిక రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో న్యూక్లియర్ ప్లాంట్ సీఈ రమేష్ కుమార్, ఆర్‌డీఓ బి.దయానిధి, రణస్థలం తహసీల్దార్ శ్రీరాములు పాల్గొన్నారు.

# ఇల్లు కట్టిచూడు..!

▶మొదటిపేజీ తరువాయి

అయ్యాక కూడా ఆ గృహాల నిర్మాణాలు సకాలంలో జరగడం లేదు.

**లోపాలు..**

ఇళ్ల నిర్మాణాల్లో జాప్యానికి ప్రధాన కారణాలు ఇళ్ల మంజూరులో లోపాలే. వాస్తవానికి ఇళ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాల్సి ఉంది. కానీ టీడీపీకి చెందిన జన్మభూమి కమిటీ సభ్యులు తమ అనుయాయులకు ఇళ్లను కేటాయించుకున్నారు. అందులో చాలా మందికి అప్పటికే ఇళ్లు ఉన్నాయి. మరికొంత మంది డబ్బులు ముట్టజెప్పి మరీ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను తమ పేరున తెచ్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో వారు ఇళ్ల నిర్మాణంపై ఆసక్తి చూపడం లేదు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలవుతున్నా ఇంకా 1472 ఇళ్లు ప్రారంభమే కాలేదంటే లబ్ధిదారుల ఎంపిక ఎలా జరిగిందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు మరికొందరు లబ్ధిదారులకు బిల్లులు అందకపోవడంతో నిర్మాణాలు పూర్తి చేయలేకపోతున్నారు.

**ప్రారంభం కాని మండలాలు**

గత ఏడాది మంజూరైన ఇళ్లు పది మండలాల్లో ప్రారంభానికే నోచుకోలేదు. భామినిలో 100, మందసలో 82, కోటబొమ్మాళిలో 79, నందిగాంలో 97, టెక్కలిలో 84, వీరఘట్టంలో 63, కంచిలిలో 55, పొందూరులో 60, రాజాంలో 65, సంతబొమ్మాళిలో 65, వజ్రపుకొత్తూరులో 58 ఇళ్లు ఇంకా ప్రారంభం కాకుండా ఉన్నాయి. మిగిలిన మండలాల్లో 50 కంటే తక్కువగా ఇళ్లు నిర్మాణానికి నోచుకోలేదు.

**నిధుల రాకలో జాప్యం**

ఈ పథకానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 55వేలు అందజేస్తారు. ఇందులో పనిదినాలు 90 రోజులు. ఇతర సామగ్రికి కలిపి అందిస్తారు. మిగిలిన రూ. 95 వేలు గృహ నిర్మాణ శాఖ తరపున రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే ఈ నిధుల విడుదలలో జాప్యం జరుగుతూ ఉండడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు గృహ నిర్మాణ సంస్థ ఇంజినీర్లు, జన్మభూమి కమిటీల కమీషన్లు, అక్రమ వసూళ్లకు కూడా వారు భయపడుతున్నారు.

**పూర్తయినవి 3328 ఇళ్లే**

జిల్లాకు 2016–17 ఆర్థిక సంవత్సరానికి 12,500 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో శ్లాబులు వేసిన ఇళ్లు 3328 మాత్రమే. పూర్తిగా నిర్మాణమే ప్రారంభం కానివి 1,472. మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. పనులు ప్రారంభించి పునాదుల లోపు ఉన్నవి 1,592, పునాదులు వేసినవి 3,243, లింటల్ లెవెల్ వరకు పనులు జరిగినవి 606, రూఫ్ లెవెల్ వరకు పనులు చేసినవి 1,231 ఇళ్లు ఉన్నాయి.

**పూర్తయ్యేనా..?**

ఈ నిర్మాణాలు సెప్టెంబర్ నెలనాటికి పూర్తి చేయాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది మంజూరైన ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలు, అనుమతుల మంజూరు, జియో ట్యాగింగ్ తదితర కార్యక్రమాలు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని తెలిపారు. అయితే లబ్ధిదారుల జాబితా మాత్రం అంత తొందరగా పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఎంపికలు జన్మభూమి కమిటీలకు అప్పగించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రారంభం కాని ఇళ్లకు నోటీసులు**

ఇప్పటివరకు నిర్మాణం ప్రారంభించని ఇళ్ల లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వాలని, వారు సకాలంలో సమాధానం ఇవ్వకపోతే వారి స్థానంలో కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ గృహనిర్మాణ సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హౌసింగ్ అధికారులు ఇప్పుడు అదే పనిలో ఉన్నారు.

**ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నాం**



మా ఇల్లు పగుళ్లు వచ్చి ఇబ్బందులు పడుతుండడంపై చాలాసార్లు అధికారులను కలిశాం. అయినా మాకు ఇల్లు మంజూరు చేయలేదు. కొందరికి మంజూరు చేసినా మాకు రాలేదు. అవసరం లేని వారికి ఇళ్లు ఇచ్చారు. మాలాంటి వారిపై దయ చూపాలి.

*– యాగాటి రమణ, గార*

**ఎప్పుడు కూలిపోతాయో తెలియదు**



1972లో ప్రభుత్వం కాలనీ ఇస్తే ఇల్లు కట్టుకున్నాం. మేం ఉంటున్న ఇల్లు బాగా పాడైపోయింది. శ్లాబు నుంచి నీరు గదిలో పడుతుంది. వర్షం వస్తే నీరు తోడుకోవాల్సిన పరిస్థితి. ఇది ఎప్పుడు కూలిపోతుందో తెలీదు. ఎవరెవరికో ఇల్లు ఇచ్చే బదులు మాలాంటి వారికి ఇళ్లివ్వాలి.

*– లబ్బ భారతి, గార*

# నిరసన గళం

▶మొదటిపేజీ తరువాయి

ఖాతాదారులకు, ప్రజలకు చేటు చేసే సంస్కరణలు కేంద్రప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆరు కోట్ల రూపాయల ఎన్‌పీఏ రుణాలు ఎగవేతదారులకు కొమ్ముకాస్తున్న ఈ ప్రభుత్వం తన తప్పుడు విధానాలను వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రజావినాశకర బ్యాంకుల విలీనాలను విరమించుకోవాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెద్ద బ్యాంకులన్నీ దివాలా తీసిన నేపథ్యంలో బ్యాంకుల విలీనాలను ప్రోత్సహించడం దుర్మార్గమన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారులను శిక్షించాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్‌పీఏల పేర్లతో ఖాతాదారులపై సర్వీసు ఛార్జీలు పెంచడం అమానుషమన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల అస్థిత్వాన్ని భారతదేశ ఆర్థిక, సార్వభౌమత్వాన్ని పరిరక్షించడానికి ఈ దేశ బలీయుతమైన సమ్మె జరుగుతోందన్నారు. బెఫీ నాయకుడు ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్కరణల పేరుతో బ్యాంకులను బలహీనపరచడం తగదన్నారు. ఏఐబీవోసీ ఎస్‌బీఐ నాయకుడు రాంజీ, ఆంధ్రాబ్యాంక్ నాయకుడు రాజేష్ మాట్లాడుతూ నోట్ల రద్దుతో లాభపడింది కార్పొరేట్ వర్గాలేనన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీకాకుళంలోని ఉమెన్స్ కళాశాల రోడ్డులోని ఆంధ్రా బ్యాంక్ ఉమెన్స్ బ్రాంచి వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సూర్యమహల్ కూడలి వద్దనున్న వివేకానంద స్వామి విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు. అనంతరం జీటీరోడ్ మీదుగా ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్దకు ఉద్యోగులంతా చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మోహనరావు, సూర్యనారాయణ, వీఎస్ఆర్ సౌమ్య, రామారావు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

**జిల్లా వ్యాప్తంగా మూతపడిన పలు బ్యాంకులు**

బ్యాంకింగ్ రంగ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా 9 బ్యాంకు యూనియన్‌ల పిలుపు మేరకు యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఒక రోజు సమ్మె నిర్వహించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా పలు బ్యాంకులు మూతపడ్డాయి. చాలా చోట్ల ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. ఏపీజీవీబీ బ్యాంకుతో పాటు హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ వంటి పలు ప్రైవేటు బ్యాంకులు మాత్రం పనిచేశాయి.

# దసరా తర్వాత ఇక్కడే

- స్థానికంగా ట్రిపుల్ ఐటీ తరగతుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- తొలుత ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బోధన
- శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ హరశ్రీరాములు

**ఎచ్చెర్ల క్యాంపస్:** స్థానికంగా ట్రిపుల్ ఐటీ తరగతుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సాసుబల్లి హరశ్రీరాములు అన్నారు. శ్రీకాకుళం ట్రిపుట్ ఐటీ డైరెక్టర్‌గా ఈ నెల 9న బాధ్యతలు చేపట్టిన ఆయన స్థానిక ట్రిపుల్ ఐటీకి మంగళవారం వచ్చి పనులు పరిశీలించారు. తరగతుల నిర్వహణపై ఉన్నతాధికారులతో స్కైప్‌లో మాట్లాడారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దసరా సెలవులు అనంతరం ఇక్కడ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇక నుంచి ఇక్కడే ఉండి పనులు, తరగతుల నిర్వహణ ఏర్పాటు పరిశీలించనున్నట్టు చెప్పారు. వీలైనంత త్వరగా ఇక్కడ తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం 200 ఎకరాల స్థలం ఇక్కడ ట్రిపుల్ ఐటీకి కేటాయించిందని, అయితే మొత్తం స్థలం సరిహద్దుల వివరాలు ఇస్తే ప్రహరీ నిర్మించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి స్థల ధ్రువీకరణ పత్రం తీసుకోనున్నట్టు చెప్పారు. మొత్తం స్థలంను లేఅవుట్‌గా తీర్చిదిద్దటం, నిర్మాణాలకు అనువుగా చదును చేయటం, భవనాలు, అంతర్గత రోడ్డులు నిర్మించడం, వచ్చే విద్యా సంవత్సరం 2018–19 నాటికి 2000 మంది విద్యార్థులకు వసతి కల్పించటం లక్ష్యంగా చెప్పారు. ఈ ఏడాదికి సంబంధించి మిత్రా ఇంజినీరింగ్ కళాశాల భవనాల్లో పురుషులకు, ఇక్కడ ట్రిపుట్ ఐటీ భవనాల్లో మహిళలకు తరగతులు నిర్వహించనున్నట్టు వివరించారు. ఇక్కడ తరగతుల నిర్వహణకు పూర్తిస్థాయి వసతులు, ఇంటర్నెట్ సౌకర్యం కీలకం అన్నారు. ఏపీ ఫైబర్ గ్రిడ్, బీఎస్ఎన్ఎల్ బ్రాడ్ బ్యాండ్ వంటి నెట్ సౌకర్యంపై దృష్టిపెట్టినట్టు తెలిపారు. ప్రతి విద్యార్థికి ల్యాప్ ట్యాప్‌లు అందజేయనున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం న్యూజివీడులో నిర్వహిస్తున్న తరగతులు తాత్కాలికమేనని అన్నారు. విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు సైతం ఇక్కడకు వచ్చేందుకు ఆసక్తిగా ఉన్నారని చెప్పారు. ఆయన వెంట స్థానిక పరిపాలన అధికారి చంద్రభూషణం ఉన్నారు.



మాట్లాడుతున్న సాసుబల్లి హరశ్రీరాములు

# క్రీడలపై ఆసక్తి పెరగాలి

**సరుబుజ్జిలి:** క్రీడలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి కోరారు. వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం యోగా, చెస్, స్కిప్పింగ్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో విజేతలకు షీల్డ్‌లు అందించారు. తూర్పుగోదావరి–1, తూర్పుగోదావరి–2, విశాఖపట్నం, విజయనగరం, గుంటూరు, కృష్ణా, యానాం, శ్రీకాకుళం తదితర జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## 29న టెక్కలి డివిజన్ స్థాయి యువజనోత్సవాలు

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టెక్కలి డివిజన్ స్థాయి యువజనోత్సవాలు ఈ నెల 29న నిర్వహించనున్నట్టు సెట్‌శ్రీ సీఈఓ బీవీ ప్రసాదరావు మంగళవారం తెలిపారు. 15 నుంచి 29 సంవత్సరాలు మధ్య ఉన్న యువత పాల్గొన వచ్చని పేర్కొన్నారు. ఇక్కడ ప్రతిభ కనబర్చినవారు జిల్లాస్థాయిలో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఇంటర్ విద్యార్థిని మృతి

- హత్య అంటున్న కుటుంబ సభ్యులు
- మామిడితోటలో సంఘటన
- పెద్దలోగిడిలో విషాదఛాయలు



మామిడి చెట్టుకు వేలాడుతున్న మృత దేహం

పార్వతి (ఫైల్ ఫొటో)

**పాతపట్నం:** మండలంలోని పెద్దలోగిడి ఎస్టీ కాలనీకి చెందిన ఇంటర్మీడియెట్ సెకెండియర్ విద్యార్థిని అగదల పార్వతి(17) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మంగళవారం లాబర, పెద్దలోగిడి గ్రామాల మధ్య మామిడితోటలో చెట్టుకు వేలాడుతూ ఈ మృతదేహం లభ్యం కావడం స్థానికంగా సంచలనం రేకెత్తించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

పాతపట్నం మండలంలోని టెక్కలి రహదారికి ఆనుకుని లాబర, పెద్దలోగిడికి మధ్యలో కొత్త గుడ్లు మామిడితోట నుంచి దుర్వాసన రావడంతో అటుగా వెళ్తున్న రైతులు తోటలోకి వెళ్లారు. అక్కడ చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు ఫోన్‌లో సమాచారం అందించారు. హెచ్‌సీ బి.రామ కృష్ణ, సిబ్బంది పి.దాలినాయుడు, సుగ్రీవులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. తీవ్ర స్థాయిలో దుర్వాసన వెదజల్లడంతో విద్యార్థిని మృతి చెంది నాలుగైదు రోజులు దాటవచ్చని అంచనా వేశారు. మృతదేహం ఉందన్న సమాచారం మేరకు పెద్దలోగిడికి గ్రామానికి చెందిన అగతల తాతయ్య, చిన్నమ్మిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దుస్తుల ఆధారంగా ఆ మృతదేహం తమ కుమార్తె పార్వతిదేనని నిర్ధారించుకుని పోలీసులకు విషయం చెప్పారు.

**మూడు రోజులుగా అదృశ్యం..**

పార్వతి టెక్కలి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదుతోంది. ప్రతి రోజు గ్రామం నుంచే రాకపోకలు సాగిస్తోంది. ఈ నెల 19 ఉదయం కళాశాలకు వెళ్తానని బస్సు ఎక్కి వెళ్లిందని, అప్పటి నుంచి ఇంటికి రాలేదని తల్లిదండ్రులు తెలిపారు. సోంపేటలో ఉంటున్న తన చిన్నాన్న మల్లిపురం రామారావు ఇంటికి వెళ్లి ఉంటుందని భావించామని, తర్వాత బంధువుల వద్ద సైతం ఆరా తీశామని చెప్పారు. ఇంతలోనే ఘోరం జరిగిపోయిందని కన్నీరుమున్నీరుగా విలపించారు.

**చేతులపై గాయాలు..**

పార్వతిని హత్య చేసి చున్నీతో చెట్టుకు వేలాడదీసినట్లు మృతదేహం కనిపిస్తోంది. చేతులపై గాయాలు ఉన్నాయని, తమ కుమార్తెను ఎవరో హత్య చేసి ఉంటారని తల్లిదండ్రులు చెబుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం సామాజిక ఆస్పత్రికి తరలించారు. తాతయ్యకు ఇద్దరు పిల్లలు. కుమార్తె పార్వతితో పాటు కుమారుడు జగదీశ్వరరావు మెళియాపుట్టి మండలం పెద్దమడి గిరిజన ఆశ్రమ పాఠశాల్లో ఇంటర్ చదువుతున్నాడు. పార్వతి మృతితో పెద్దలోగిడిలో విషాదఛాయలు అలముకున్నాయి. వీఆర్‌ఓ దేవీప్రసాద్ జెన్నా ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హెచ్‌సీ రామకృష్ణ తెలిపారు.



విషాదంలో తల్లిదండ్రులు

# పోలీసుల అదుపులో 'గంజాయి' ముఠా

- ఎస్పీ ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**కాశీబుగ్గ:** పలాసలో సోమవారం భారీగా పట్టుబడిన గంజాయి రవాణాలో ప్రమేయమున్న వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసులో సంబంధమున్న నలుగురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్పీ త్రివిక్రమ వర్మ కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**పక్కా ప్లాన్‌తో..**

గంజాయి రవాణా అవుతోందన్న సమాచారం మేరకు సోమవారం సాయంత్రం లక్ష్మీపురం టోల్‌గేటు వద్ద పోలీసులు నిఘా వేశారు. దీనిలో భాగంగానే లారీలో వస్తున్న 1000 కేజీలకు పైగా ఉన్న 40 బస్తాల గంజాయిని పట్టుకున్నారు. దీని విలువ రూ.కోటికి పైగా ఉంటుంది. తమ సరుకును ఒడిశా వరకు తరలిస్తే రూ.20 వేలు ఇస్తామని గంజాయి ముఠా సభ్యులు చెప్పడంతో ఒడిశాకు చెందిన నిర్మలకుమార్ బెహరా అంగీకరించాడు. దీనిలో భాగంగానే సోమవారం సరుకు తరలిస్తుండగా పోలీసుల తనిఖీలో దొరికిపోయాడు. దీని వెనుక ఉన్న వ్యక్తుల వివరాలపై ఎస్పీ, పోలీసులు మంగళవారం దర్యాప్తు చేపట్టారు. అయితే నిర్మలకుమార్ బెహరా తనకు తెలుగు భాష రాదని తప్పించుకోవాలని చూశాడు. పోలీసులు వెంటనే హిందీ, ఒడియా మాట్లాడిన వారిని రప్పించారు. డ్రైవర్‌కు ఫోన్ చేసిన వారితో చాకచక్యంగా మాట్లాడించి వాహనం రోడ్డుపై ఆగిపోయిందని, రావాలని కోరడంతో ఆంధ్రా–ఒడిశా సరిహద్దులోని ఇచ్ఛాపురం చెక్ పోస్టు వద్దకు బొడ్డు జానకిరావు అనే వ్యక్తి బైకుతో వచ్చాడు.

వెంటనే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈయన ఇచ్ఛాపురం నుంచి భువనేశ్వరం వరకు బాధ్యత వహించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. జానకిరావుతో పాటు వాహనంలో వస్తున్నానని, మీరు ఎదురుగా రావాలని డ్రైవర్‌తో చెప్పించడంతో రాజకుమార్ అనే వ్యక్తి స్కార్పియోలో వచ్చాడు. అతన్ని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సరుకును అప్పగించాల్సిన భువనేశ్వర్‌కు చెందిన అదఫన్‌ఖాన్‌కు ఫోన్ చేయించి సరుకు వచ్చింది రావాలని చెప్పడంతో అతను కూడా పోలీసుల వలలో చిక్కుకున్నాడు. వీరందరినీ మీడియా ముందు ప్రవేశపెట్టారు.



విలేకరుల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టిన ఎస్పీ త్రివిక్రమవర్మ

**కొత్తపంథాలో రవాణా..**

చైన్ సిస్టమ్ ద్వారా ఒకరితో ఒకరికి సంబంధం లేకుండా అనకాపల్లి నుంచి ఇచ్ఛాపురం వరకు గంజాయి రవాణా చేశారని, గతంలో ఇలా జరగలేదని ఎస్పీ త్రివిక్రమ వర్మ తెలిపారు. మత్తు పదార్థాలు రవాణా చేసే ముఠాలు కొత్త టెక్నాలజీని వాడుతున్నారని, అందుకు దీటుగా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ కె.అశోక్‌కుమార్, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కాశీబుగ్గ డీఎస్పీ సీహెచ్ వివేకానంద, సీఐ కె.అశోక్‌కుమార్, వజ్రపుకొత్తూరు ఎస్‌ఐ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



మాట్లాడుతున్న రిమ్స్ అధికారులు

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రిమ్స్ ఆస్పత్రి అధికారులు సీనియర్ విద్యార్థులను హెచ్చరించారు. మంగళవారం రిమ్స్ ఆస్పత్రి ఆడిటోరియంలో సీనియర్ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ బీసీహెచ్ అప్పలనాయుడు మాట్లాడుతూ రిమ్స్ వైద్య కళాశాలకు రాష్ట్రంలో మంచి పేరుందని, ర్యాగింగ్ వికృత చర్యలతో కళాశాల ప్రతిష్టను దెబ్బతీయవద్దని కోరారు. ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా కఠినంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వసతి గృహాల్లో రాత్రివేళ ర్యాగింగ్ జరుగుతున్నట్లు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. విద్యార్థులు స్నేహభావంతో మెలగాలన్నారు. సమావేశంలో వార్డెన్లు మల్లేశ్వరరావు, లక్ష్మీవాసవి, డాక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అరెస్టు

**పొందూరు:** రాపాక జంక్షన్‌లో మంగళవారం బెల్టుషాపు నిర్వహణ కోసం తొమ్మిది మద్యం బాటిళ్లు తీసుకెళ్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ బేగం తెలిపారు. పేడాడ లచ్చన్న అనే వ్యక్తి వివిధ మద్యం దుకాణాల వద్ద మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి కోటిపల్లి గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్నట్టు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఈ మేరకు రాపాక జంక్షన్‌లో రెక్కీ నిర్వహించగా లచ్చన్న పట్టుబడినట్టు సీఐ తెలిపారు. ఈయనతో పాటు ఎస్‌ఐలు రూజ్‌వెల్ట్, శంకరరావులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా గుట్టురట్టు

**కొత్తూరు:** మండలంలోని బలద సంత నుంచి నాలుగు వ్యాన్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్న 26 పశువులను మండలంలోని మాతల వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ విజయకుమార్ సిబ్బందితో కలిసి ఈ అక్రమ రవాణా గుట్టురట్టు చేశారు. పశువులను మెళియాపుట్టి మండలం పట్టుపురం వద్ద ఉన్న గోశాలకు తరలించినట్లు హెచ్‌సీ కాంతారావు తెలిపారు. నలుగురు వ్యాన్ డ్రైవర్లతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ పేర్కొన్నారు.

## నేడు తపాలా ఉద్యోగుల సమ్మె

**శ్రీకాకుళం అర్బన్:** తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం పట్ల నిరసిస్తూ కేంద్ర యూనియన్ పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె చేయనున్నామని ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి జి.వీరభద్రరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తపాలాశాఖలో ఖాళీగా ఉన్న 60 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ఆన్‌లైన్ విధానంలో పనిచేసేందుకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని, జీడీఎస్ కమిటీ రిపోర్టును వెంటనే విడుదల చేయాలని, స్కీముల టార్గెట్ పేరుతో ఉద్యోగులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సమ్మెలో జిల్లాలో ఉన్న తపాలా ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వాహనం ఢీకొని రెండు ఆవులు మృతి



నుజ్జునుజ్జయిన వాహనం

**పాతశ్రీకాకుళం:** మండలంలోని సింగుపురం జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం వాహనం ఢీకొట్టిన ఘటనలో రెండు ఆవులు మృతి చెందాయి. బైరి గ్రామానికి చెందిన బైరి సారమ్మకు చెందిన ఆవులు హైవే డివైడర్‌పై గడ్డి తింటూగా హారన్ సౌండ్‌కు బయపడి ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చాయి. ఆ సమయంలో ఇన్నోవా వాహనం రావడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. అదే క్రమంలో ఒడిశా నుంచి విశాఖ వెళ్తున్న స్కార్పియో వాహనం ఇన్నోవాను ఢీకొట్టడంతో నుజ్జునుజ్జుగా తయారయ్యింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ఎవరికీ ప్రమాదం జరగలేదు.

## భవిష్యం



**మేషం:** పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

**వృషభం:** బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

**మిథునం:** నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

**సింహం:** సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

**కన్య:** రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

**తుల:** ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

**ధనుస్సు:** పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

**మకరం:** ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

**కుంభం:** శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

**మీనం:** చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

## సేవలు

| సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|
| సంస్కృతి | రైల్వే | ప్రజావసరాలు | మనకోసం | లైఫ్ స్టైల్ | షాపింగ్ | రవాణా |

## జిల్లా అధికారుల ఫోన్ నంబర్లు

| | | |
|---|---|---|
| కె.ధనుంజయరెడ్డి | కలెక్టర్ | 9849903786 |
| చక్రధరబాబు | జాయింట్ కలెక్టర్ | 9490612828 |
| సీఎం త్రివిక్రమవర్మ | ఎస్పీ | 9440795800 |
| వీబీ నిర్మలాగీతాంబ | జిల్లా జడ్జి | 223810, 222406 |
| పి.రజనీకాంతరావు | ఏజేసీ | 9490612836 |
| బి.కృష్ణ భారతి | డీఆర్ఓ | 9490612829 |
| ఎంవీ రాజు | ఏఓ,రిమ్స్ | 8978544266 |
| డాక్టర్ రత్నకుమారి | అడిషనల్ డీఎంహెచ్ఓ, శ్రీకాకుళం | 9849654064 |
| డీవీ ప్రసాద్ | ఏజీఎం, డీసీసీబీ, శ్రీకాకుళం | 9160018914 |
| ఎండీ వాసుదేవన్ | ఏజీఎం,నాబార్డు, శ్రీకాకుళం | 221379 |
| కె.తిరుమలరావు | ఏఎస్పీ | 9440795801 |
| | అసిస్టెంట్ డైరెక్టర్, డీఎల్టీసీ, | 9290175734 |
| రూపేష్ | అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ | 7893653556 |
| ఆర్వీఆర్ పట్నాయక్ | ఏ సీ ఆఫ్ లేబర్, శ్రీకాకుళం | 9492555041, |
| ఎం.రవికిరణ్ | ఏడీ అగ్రికల్చర్ (రెగ్యులర్) | 8886614008 |
| వి.జయరాజ్ | ఏడీ పశుసంవర్ధకశాఖ, శ్రీకాకుళం. | 9989932799 |
| కె.రాజగోపాలరావు | ఏడీ పశుసంవర్ధకశాఖ, టెక్కలి. | 9440348538 |
| సీహెచ్ స్వామిరంగయ్య | ఏడీ ఏపీజీఎల్ఐ | 9848780347 |
| వై.లక్ష్మణరావు | ఏడీ, డిజబుల్ వెల్ఫేర్ | 9618404382 |
| జీవీఎస్ వరప్రసాద్ | ఏడీ, హ్యాండ్లూమ్స్ | 8008705681 |
| ఎంఏ రహీం | ఏడీ, హార్టికల్చర్, | 8374449986 |
| వైవీ శ్యాంకుమార్ | ఏడీ, మార్కెటింగ్ | 9505517215 |
| కేఎల్వీ ప్రసాద్ | ఏడీ, మైన్స్ టెక్కలి | 9010268781 |
| కె. సత్యారావు | ఏడీ,సెరీకల్చర్, శ్రీకాకుళం | 9866699169 |
| శ్యామలాదేవి | ఏసీ,దేవాదాయశాఖ | 9491000669 |
| జనార్దన | సీఈఓ, డీసీసీబీ, | 9160018939 |
| వీవీఆర్ఎస్మూర్తి | సీఈఓ, సెట్శ్రీ, | 9849909078 |
| నగేష్ | సీఈఓ, జిల్లా పరిషత్, | 7674938699 |
| టి. హనుమంతరావు | చైర్మన్, ఏపీజీవీబీ, | 220731 |
| పి.జగన్మోహనరావు | చైర్మన్, ఇండియన్ రెడ్క్రాస్ | 9440195900 |
| ఎం.శివరామన్నాయకర్ | చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ | 9849901469 |
| రాణిమోహన్ | వాణిజ్యపన్నులశాఖ అధికారి, | 9949992178 |
| ఎస్.వెంకటరావు | సీపీఓ, ఐసీడీపీ, | 8008922636 |
| జగదీష్బాబు | డీఈ, రిమ్స్ | 9603434057 |
| ఎంఎస్ శ్రీనివాసరావు | డీఈ, ఆర్డబ్ల్యూఎస్ | 8886999995 |
| కేయూపీ రమణి | డీఎం, మార్క్ఫెడ్ | 8978381831 |
| షేక్ సలామ్ | డీఎఫ్ఓ (సోషల్ ఫారెస్టరీ) | 9440810123 |
| లోహితాస్యుడు | డీఎఫ్ఓ(టెరిటోరియల్) | 9440810037 |
| పి.మహేశ్వరరావు | డీజీఎం, బీఎస్ఎన్ఎల్ (టెక్నికల్) | 9490105199 |
| బీఎల్ఎన్ ప్రసాద్ | డైరెక్టర్, రిమ్స్, శ్రీకాకుళం- | 9701501067 |
| డీడీజీ ముల్లెర్ | జిల్లా ఆడిట్ ఆఫీసర్ | 9848779541 |
| వీరాస్వామి | జిల్లా ఆస్పత్రుల సమన్వయాధికారి | 8008553350 |
| బి.మల్లేశ్వరరావు | ఇంటర్మీడియెట్ ఆర్ఐవో | 9440816001 |
| బి.శ్రీనివాస్కుమార్ | డీఎస్డీఓ | 7680075375 |

## తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

| | | |
|---|---|---|
| ఉచిత గదులు | – | 3 ఖాళీ ఉన్నాయి |
| రూ.50 గదులు | – | 15 ఖాళీ ఉన్నాయి |
| రూ.100 గదులు | – | 25 ఖాళీ ఉన్నాయి |
| రూ.500 గదులు | – | 10 ఖాళీ ఉన్నాయి |

సేవలు

సహస్రదీపాలంకరణసేవ–250ఖాళీ ఉన్నాయి

వసంతోత్సవం–200 ఖాళీ ఉన్నాయి

ఆర్జిత బ్రహ్మోత్సవం–230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

## ఆదిత్యుని సమాచారం



● అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ. అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యపూజలు. ● 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్యప్రసాదం పంపిణీ. ● 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. ● 8:30 గంటల నుంచి 11 గంటల వరకు అష్టోత్తర, శతనామ పూజలు. ● నవగ్రహ మండపంలో నవగ్రహాలకు నిత్యార్చనలతోపాటు జపధ్యానాలు, ప్రత్యేక పూజలు. ● స్వామివారి పరివార దేవతలైన మహాగణపతికి ప్రత్యేక పూజలు. ● మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం. ● 12 గంటలకు మహారాజభోగం. ● 2 గంటల నుంచి 3:30 గంటల వరకు స్వామివారి పవళింపు సేవ. ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మంగళహారతి. ● రాత్రి 7:30 గంటలకు ఏకాంత సేవ.● 8 గంటలకు పవళింపు సేవ

## శ్రీముఖలింగం సమాచారం



● శ్రీముఖలింగేశ్వరునికి బుధవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం. ప్రత్యేక పూజలు ● మధ్యాహ్నం 12.30 గంటలకు రాజావారి అన్నభోగం.

● ఒంటి గంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం. ● 2 గంటల నుంచి సర్వదర్శనాలు

● సాయంత్రం 5.30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.

● అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.

● రాత్రి 8.00 గంటలకు పవళింపు సేవ.

## సింహాచలం సమాచారం



● ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన ● ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం ● ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) ● మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు ● మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం● మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు ● రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన ● రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

**గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

## శ్రీకూర్మం సమాచారం



● ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం. ● రాత్రి 7గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ

## బులియన్

| విశాఖపట్నం | |
|---|---|
| బంగారం(24సి. 10గ్రా.) | 29,920–00 |
| బంగారం(22సి. 10గ్రా.) | 27,530–00 |
| వెండి (కిలో) | 39,500–00 |

## కోడిగుడ్ల ధరలు

హోల్సేల్ ధరలు (100 గుడ్లు)

| | |
|---|---|
| విశాఖపట్నం | రూ. 362.00 |
| విజయనగరం | రూ. 366.00 |
| శ్రీకాకుళం | రూ. 366.00 |

## చికెన్

బ్రాయిలర్

| లైవ్ | డ్రెస్డ్ | స్కిన్లెస్ |
|---|---|---|
| ₹ 90 | ₹135 | ₹ 155 |

## శ్రీకాకుళం వాతావరణం

| గరిష్టం | కనిష్టం |
|---|---|
| 33.1 ° | 26.0 ° |

**నేడు :** ఉదయం వేడిగా ఉంటుంది. వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 32 డి. కనిష్టం: 28డి.

**రేపు :** ఉదయం వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 29డి. కనిష్టం: 25డి.

**శుక్రవారం:** ఉదయం కొద్దిగా వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. మధ్యాహ్నం వేడిగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 31డి. కనిష్టం : 27డి.

## బుల్లితెర

W

**సాక్షి SAKSHI TV**

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

| | |
|---|---|
| ఉ.06.30 | నిరీక్షణ |
| ఉ.07.00 | న్యూస్ 360 |
| ఉ.07.30 | కేఎస్ఆర్ లైవ్ షో |
| ఉ.08.30 | ఎలక్షన్ డే |
| ఉ.09.30 | ఎలక్షన్ డే |
| ఉ.10.00 | ఎలక్షన్ డే |
| ఉ.10.30 | ఎలక్షన్ డే |
| మ.02.30 | ఎలక్షన్ డే |
| సా.04.30 | ఎలక్షన్ డే |
| సా.05.00 | స్పీడ్ న్యూస్ |
| సా.05.30 | ఉర్దూ న్యూస్ |
| రా.07.30 | పొలిటికల్ కారిడార్ |
| రా.08.00 | ఫోర్త్ ఎస్టేట్ |
| రా.09.00 | న్యూస్ 360 |
| రా.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| రా.10.30 | స్క్రీన్ప్లే |
| రా.11.30 | న్యూస్ ఫీచర్ |

### టీవీలో ఈరోజు సినిమాలు



**జెమిని మూవీస్**
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



**మూవీస్ నౌ**
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్మ్యాన్ 3






**హెచ్బీవో**
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



**స్టార్ గోల్డ్**
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



**మా మూవీస్**
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



**జీ సినిమా**
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

# అన్నదాతకు ఆసరా కరువు

- ముమ్మరంగా ఖరీఫ్ పనులు
- పెట్టుబడికి బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు
- వ్యక్తిగత రుణాల మంజూరుకు బ్యాంకర్ల విముఖత

**పాతశ్రీకాకుళం:** రైతులకు అందాల్సిన రుణాలు అందని ద్రాక్షలా మారాయి. ప్రచార ఆర్భాటంలో చూపిన శ్రద్ధ.. రైతులకు రుణాలు ఇప్పించడంలో ప్రభుత్వం చూపించలేక పోయింది. రైతులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. దీంతో రైతులకు పంటసాగు కష్టంగా మారింది. మండలంలో 7,630 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారు. రుణ అర్హత కలిగిన వారు వేలల్లో ఉన్నప్పటికీ ఇది వరకు తీసుకున్న రుణాలను దృష్టిలో పెట్టుకుని.. రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు ముఖం చాటేస్తున్నారు. కోట్లాది రూపాయల మేర పంట రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామంటూ అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఇవి విని బ్యాంకర్ల దగ్గరకు రైతులు వెళ్తే దగా పడుతున్నారు. మూడేళ్లుగా రైతులకు ఇదే పరిస్థితి దాపురించింది.

### మాఫీతో నష్టపోయిన రైతులు

రైతుల రుణాలను మొత్తం మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రకటించడంతో.. ఆయన మాటలు నమ్మిన రైతులు ఏ ఒక్కరూ రుణాలు చెల్లించేందుకు ముందుకు రాలేదు. దీంతో రైతులు తీసుకున్న రుణాలు చెల్లించకపోవడంతో బ్యాంకర్లు మళ్లీ ఆ గ్రూపులకు రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ఇప్పటికే మండలంలో ఒకటి, రెండు విడతల్లో 11వేల మందికి రుణమాఫీ విడతల వారీగా జరిగినా, పూర్తిస్థాయిలో ఏ ఒక్కరికీ మాఫీ చేయలేదు. ప్రతి పంచాయతీలో రెండు నుంచి మూడు వరకూ రైతుమిత్ర గ్రూపులున్నాయి. వీటిలో ఎన్నికల హామీ పుణ్యమా అని 100 గ్రూపుల్లోని వారంతా రుణ అర్హత కోల్పోయారు. రుణాలు మాఫీ కాకపోగా, కొత్తగా రుణాలు మంజూరుకాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ఖరీఫ్‌లో నాట్లు వేస్తున్న రైతులు

### ముందుకు రాని బ్యాంకర్లు

మండల పరిధిలో ఏడు బ్యాంకులు ఉన్నాయి. అందులో సింగుపురం, కరజాడ, అలికాం, కిల్లిపాలెం, కల్లేపల్లి, ఇప్పిలి, రాగోలు, ఆయా బ్యాంకుల అనుసంధానం నుంచి ఇదివరకే రైతులు రుణాలు తీసుకున్నారు. దీంతో మరోసారి ఖరీఫ్‌కుగాను బ్యాంకుల రుణాలు ఇవ్వడానికి అంత సముఖత చూపడంలేదు. ఇది వరకు తీసుకోని వారికి మాత్రం రుణాలు ఇస్తామంటూ ఎన్నో కొర్రీలు పెడుతూ హామీ ఇస్తున్నారే తప్ప ఆదిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయడం లేదు.

### అర్హత ఉన్నవారికి మాత్రమే

మండలంలో బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకునేందుకు ఎల్ఈసీలు (రుణ అర్హత పత్రాలు) కలిగిన కౌలు రైతులు 620 ఉన్నారు. వీరితో పాటు 133 సీవోసీలు (సాగు ధ్రువీకరణ పత్రాలు కలిగిన వారు ఉన్నారు. వీరంతా కౌలు రైతుల కిందకు వస్తారు. వీరు రుణాలకు అర్హత సాధిస్తారో లేదో వేచిచూడాలి!

## బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి పరీక్ష



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

**గార:** టెక్కలి, అంపోలు జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల్లో 5, 6 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల ఖాళీ భర్తీకి మంగళవారం పరీక్ష నిర్వహించారు. బీసీ కేటగిరీలో 15 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ ఖాళీలకు ఎవరూ హాజరు కాలేదు. బీసీ గురుకులం ప్రిన్సిపాల్ యు.గణపతిరావు, నర్సింహులు తదితరులు పర్యవేక్షించారు.

## మట్టి వినాయకులనే పూజిద్దాం



గురుకులం విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయక ప్రతిమ

**గార:** మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణానికి మేలు కలుగుతుందని జ్యోతిబా పూలే గురుకులం విద్యార్థులు అన్నారు. తాము సొంతంగా తయారుచేసిన మట్టి వినాయకులను మాత్రమే పూజిస్తాం అని చెప్పారు. పోర్టు కళింగపట్నంలోని బుద్ధా పాఠశాల విద్యార్థులతో పాటు జ్యోతిబాపూలే గురుకులం విద్యార్థులు తాము తయారు చేసిన వినాయక విగ్రహాలను మంగళవారం ప్రదర్శనకు ఉంచారు. వీరిని గురుకులం ప్రిన్సిపాల్ యు.గణపతిరావు,బుద్ధా పాఠశాల కరస్పాండెంట్ బి. ఎర్రన్న అభినందించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగుల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో నర్సింహులు పాల్గొన్నారు.

### మట్టి విగ్రహాలే మేలు

**శ్రీకాకుళం సిటీ:** పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలని గార మండలం ఆడవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోగెల ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, జగదీశ్వరి పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌ను తరిమికొట్టండి




సమావేశంలో మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యామలా దేవి

**పాతశ్రీకాకుళం:** ర్యాగింగ్ విష సంస్కృతికి స్వస్తి పలికి మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యామలాదేవి పిలుపు నిచ్చారు. మంగళవారం జెమ్స్ ఆస్పత్రిలో విద్యార్థులకు ర్యాగింగ్ నిషేధిత చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృత్తి విద్యా కళాశాల్లో ర్యాగింగ్ ఒక ఆనవాయితీగా మారిపోవడం దురదృష్టకరమన్నారు. మానసికంగా, శారీరకంగా వేధించడంతో కొందరు చదువును మధ్యలో ఆపేయడం, చివరకు ఆత్మహత్యలకు పాల్పడడం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందన్నారు. ఇటువంటి విష సంస్కృతిని శాశ్వతంగా నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం లోక్ అదాలత్, న్యాయ సహాయం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో డీఎస్పీ భార్గవరావునాయుడు, ప్రిన్సిపాల్ జ్యోతిప్రజ్ఞ, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# చైనా వస్తువులను నిషేధించాలి



ఎన్టీఆర్ పురపాలక మైదానంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాకుళం పీఎన్ కాలనీ:** దేశ సరిహద్దులను హద్దులను దాటి విధ్వంసం చేయాలని కుట్రలు పన్నుతున్న చైనాకు బుద్ధి చెప్పేందుకు ఆ దేశ వస్తువులను నిషేధించాలని కోరుతూ స్వదేశీ జాగరన్ మంచ్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో భారీప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు మహిళా కళాశాల, ఆర్ట్స్ కళాశాలల నుంచి ర్యాలీ ప్రారంభించి ఎన్టీఆర్ మున్సిపల్ మైదానానికి చేరి భారీ ప్రదర్శన చేశారు. చైనా వస్తువులు బహిష్కరించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ చైనాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీలో సిటిజన్ ఫోరం అధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు, బీజేపీ కిసాన్‌సెల్ అధ్యక్షుడు పూడి తిరుపతిరావు, స్వదేశీజాగరన్ మంచ్, బీజేపీ ప్రతినిధులు ఎం.నర్సింహులు, దుంగ సుధాకర్, చల్లా వెంకటేశ్వరరావు, దుప్పల రవీంద్ర, కోటగిరి నారాయణరావు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధి ముధకర్, ఏబీవీపీ ప్రతినిధి తురకా ప్రసాద్, గొలివి సంతోష్, రెడ్‌క్రాస్ జగన్మోహన్‌రావు, దయాసాగర్, మజ్జి నర్సింహులు, నాగేశ్వరరావు, జల్లు మల్లేశ్వరరావు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎస్పీకి వినతిపత్రం అందించారు.

## సాయిబాబా ఆలయానికి రూ.10 వేలు విరాళం



చెక్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ నర్సింగరావు

**గార:** శ్రీకూర్మం పంచాయతీ గోరువానిపేటలోని సత్యసాయిబాబా ఆలయానికి మాజీ ఎమ్మెల్సీ గొండు నర్సింగరావు మంగళవారం రూ.10 వేలు విరాళం అందజేశారు. జోనల్ కన్వీనర్ ఎల్.లక్ష్మణరావు, జగ్గనాయుడుల ఆధ్వర్యంలో గోరువానిపేట భజన మండలి కన్వీనర్ కె.సూర్యనారాయణకు ఈ చెక్ అందించారు. ఈ మొత్తాన్ని సత్యసాయి చిత్రపటానికి, ఆసనం కొనుగోలుకు వినియోగించాలని ఆయన కోరారు. ఈ నెల 24 నుంచి నవంబర్ 23 వరకు దీక్షా కార్యక్రమాలు చేపడతామని కన్వీనర్ తెలిపారు. నిత్యం నగర సంకీర్తన, నామ సంకీర్తన నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కో-ఆర్డినేటర్ కె.ఆదినారాయణ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తున్న అధ్యాపకులు

**శ్రీకాకుళం :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏడో వేతన సంఘం సిఫారసులు అమలుచేసి యూనివర్సిటీ, కళాశాల అధ్యాపకులను విస్మరించడాన్ని నిరసిస్తూ మంగళవారం అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆలిండియా ఫెడరేషన్ యూనివర్సిటీ అండ్ కాలేజ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఇచ్చిన పిలుపుమేరకు మహిళా కళాశాలలో ఈ నిరసన చేపట్టారు. తక్షణమే ఏడో వేతన సంఘం సిఫారసులను అమలుచేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో డిగ్రీ అధ్యాపకుల సంఘం నాయకులు శోభాభూషన్, ఏ.రామారావు, భగవాన్, శరణ్య, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్ పద్ధతే మేలు

- సమయం, డబ్బు ఆదా

మందస:

ఖరీఫ్ సీజన్‌లో వరి విత్తనాలు వేయడానికి డ్రమ్ము సీడర్ పద్ధతి శ్రేష్ఠమని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగానే డ్రమ్ సీడర్‌తో వరి విత్తనాలు వేయడం ఎంతో మంచిదని చెబుతున్నారు. ప్రభుత్వం సబ్సిడీపై డ్రమ్ సీడర్లను అందిస్తోంది. ఈ విధానాన్ని కొంతమంది రైతులు అవలంబిస్తున్నారు. దీని వల్ల సమయం ఆదా అవుతుండడంతో పాటు వ్యయం కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లా వ్యవసాయశాఖాధికారుల సూచనల మేరకు కొన్ని ఆదర్శ గ్రామాలను ఎంపిక చేశారు. వీటితో పాటు ఆసక్తి గల రైతులు కూడా వ్యవసాయంలో డ్రమ్ సీడర్ పద్ధతిని అనుసరిస్తున్నారు.

ఆత్మ పథకం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఈ విధానంతో మండలంలోని చాలా మంది రైతులు వరి విత్తనాలు వేస్తున్నారు. వర్షాలు ఆలస్యంగా కురవడంతో రైతులు ఇప్పుడిప్పుడే దమ్ములు చేస్తుండగా, కొంతమంది విత్తనాలు జల్లుతున్నారు. వీరిలో ఎక్కువ మంది రైతులు వెదనే మంచిదిగా భావించి డ్రమ్ సీడర్‌తో విత్తనాలు జల్లుతున్నారు. ఈ విధానంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తనాలు జల్లడం జరుగుతుంది. సాగు వ్యయం కూడా తగ్గుతుంది. ఎకరాకి 12 నుంచి 18 కిలోల విత్తనాలు మాత్రమే అవసరం కాగా, విత్తనాలు సక్రమైన పద్ధతితో వేయడానికి వీలు కలుగుతుంది. ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల కాలిబాటలు తప్పకుండా ఉంచాలి. దీని ద్వారా కుదుళ్లకు గాలి, వెలుతురు బాగా వచ్చి, విత్తనాలు సక్రమంగా మొలకెత్తుతాయి. అంతేకాదు, చీడ, పీడల నుంచి నివారించవచ్చును. డ్రమ్ము సీడర్ పద్ధతిని ఆత్మ ఏటీఎం ఎంలు సంధ్య, పుష్ప, వ్యవసాయ శాఖ ఎంపీఈఓ శంకరరావుల పర్యవేక్షణలో రైతులను ప్రోత్సహిస్తున్నారు.



డ్రమ్ము సీడర్ పద్ధతిలో విత్తనాలు వేస్తున్న రైతులు

**రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి**



వ్యవసాయంలో రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి. కొన్ని వ్యవసాయ పనిముట్లపై ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోంది. వీటిని అన్నదాత సద్వినియోగం చేసుకోవాలి. డ్రమ్ సీడర్ పద్ధతి రైతులకు వరం లాంటిది. విత్తనాలు దీని ద్వారా వేయడంతో సరైన పద్ధతిలో పుడతాయి. సమయం ఆదా అవుతుంది. వ్యయం తగ్గడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తనాలు జల్లవచ్చు.

– కిల్లి పోలారావు, వ్యవసాయాధికారి, మందస

## 130 మందికి నేత్ర వైద్య పరీక్షలు

సారవకోట: మండలంలోని అలుదు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం వరుదు పరిమళ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 40 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేసి విశాఖ తరలించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర మహిళా విభాగం ఇన్‌చార్జి వరుదు కల్యాణి మాట్లాడుతూ నేత్రాలపై శ్రద్ధ అవసరమన్నారు. కార్యక్రమంలో శంకర ఫౌండేషన్ వైద్యులు జ్యోతిప్రకాశ్, రాజేశ్వరి, ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, పరిమళ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వరుదు వంశీకృష్ణ, వ్యాపార వేత్త వరుదు బాబ్జీరావు, వైఎస్సార్ పార్టీ మండలాధ్యక్షుడు రావాడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్, ఇప్పిలి బాల, శ్రీనివాసరావు, చల్లా ఆనందరావు పాల్గొన్నారు.


రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## జాబ్‌మేళాకు విశేష స్పందన

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఫైజర్ ఇండియా మల్టీనేషనల్ కంపెనీ వివిధ ఉద్యోగాల భర్తీకి మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించింది.

డీఈఈఈ, డీఈసీఈ, డీఎంఈ, డిప్లమా ఇన్ కెమికల్, డిప్లమా ఇన్ ఫార్మసీ విద్యార్థులకు నిర్వహించిన ఈ డ్రైవ్‌కు జిల్లా నుంచి 97 మంది హాజరయ్యారు. వీరికి ముందుగా రాత పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన 32 మందికి సంస్థ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపిక జాబితాను రెండు రోజుల్లో కంపెనీ ప్రకటించనుందని ప్రిన్సిపాల్ టి.వి.రాజశేఖర్ తెలిపారు. ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ పి.మురళీకృష్ణ ఈ ప్రక్రియ పర్యవేక్షించారు.

## ఇనుప తెగులుపై అప్రమత్తత అవసరం

- గోగు పరిశోధన శాస్త్రవేత్తలు రాజశేఖర్, స్వాతి


గోగుపంటకు సోకిన ఇనుప తెగులును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు రాజశేఖర్, స్వాతి

జలుమూరు: గోగులో ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న ఇనుప తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని గోగు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు వై.రాజశేఖర్, బి.స్వాతిలు సూచించారు. మంగళవారం యలమంచిలిలో గోగుపంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు అధికంగా నిల్వ ఉండటంతో ఇనుప తెగులు, పిండినల్లి సోకుతుందన్నారు. వీటి నివారణకు ముందుగా పంట చేనులో నీరును తొలగించాలన్నారు. అనంతరం మూడు గ్రాముల మ్యాంకోజబన్‌ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. గోగు తీసే సమయంలో కట్టలు కట్టి నీటిలో ఊరబెట్టేటప్పుడు గోగు నార నాణ్యత, దిగుబడి పెంచేందుకు గోగుకర్రలు కట్టలు ప్రతీ వరుసలో మైక్రోబియల్ కన్సార్షియం ఫౌడర్‌ను (సూక్ష్మజీవులు సముదాయం) ఎకరాకు 10 కేజీలు వాడుకోవాలన్నారు. దీని వల్ల సూక్ష్మజీవులు త్వరితగతిని అభివృద్ధి చెంది నార త్వరగా కుళ్లుతుందని చెప్పారు.

## మొదటిరోజు కౌన్సెలింగ్‌కు 11 మంది హాజరు

ఎచ్చెర్ల క్యాంపస్: ఏపీ ఎంసెట్ – 2017 బయోటెక్నాలజీ, బి.ఫార్మసీ, ఫార్మా–డీలో ప్రవేశాలకు సంబంధించిన బైపీసీ స్ట్రీం కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభమైంది. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాల సహాయ కేంద్రంలో నిర్వహించిన ధ్రువపత్రాలు పరిశీలనకు 11 మంది విద్యార్థులు హాజరయ్యారు. బుధవారంతో ధ్రువీకరణ పత్రాల పరిశీలన ముగియనుంది. గతంలో సీట్లు లభించిన విద్యార్థులు సైతం ఆప్షన్లు మార్చుకునే అవకాశం లభిస్తుంది. అధ్యాపకుడు మురళీకృష్ణ కౌన్సెలింగ్ ప్రక్రియ పర్యవేక్షించారు.

**29, 30 తేదీల్లో ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్..**

ఈ నెల 29, 30 తేదీల్లో ఏపీ ఐసెట్– 2017 తుది విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. గతంలో హాజరుకాని విద్యార్థులు ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరుకావచ్చు. కళాశాలల్లో సీటు లభించిన విద్యార్థులు సైతం ఆప్షన్లు మార్పుకు అవకాశం ఉంటుందని కౌన్సెలింగ్ ఇన్‌చార్జి, ప్రిన్సిపాల్ టి.వి.రాజశేఖర్ తెలిపారు.

## సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలకు ఎంపిక


ఎంపిక ప్రక్రియ చేపడుతున్న నిర్వాహకులు

ఎచ్చెర్ల క్యాంపస్:

కృష్ణపట్నం పోర్టులో సెక్యూరిటీ గార్డులుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులకు మంగళవారం ఎచ్చెర్ల టీటీడీసీలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. వెలుగు సంస్థ ఆధ్వర్యంలోని ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు చేపట్టినట్లు సంస్థ ప్రతినిధి, ఏపీఎం అశోక్ తెలిపారు. 150 మందిని ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

- సమస్యలు పరిష్కరించని పురసేవ యాప్
- గడువు దాటినా పట్టించుకోని అధికారులు
- ప్రచారానికే పరిమితమవుతున్న పాలకులు
- మున్సిపాలిటీల్లో పేరుకుపోతున్న సమస్యలు

# పూర్ సేవ..!

కాశీబుగ్గ:

'పురసేవ యాప్‌ను సద్వినియోగం చేసుకోండి.. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్య ఎదురైనా అప్‌లోడ్ చేస్తే చాలు.. నిర్ణీత సమయంలో పరిష్కరిస్తాం..' ఇవీ అధికారులు, పాలకులు గుప్పించిన ప్రకటనలు. వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. యాప్‌లో సమస్య వివరాలు అప్‌లోడ్ చేసి పంపిస్తే దానిని పట్టించుకునే వారే కరువయ్యారు. కనీసం స్పందన కూడా ఉండని పరిస్థితి. నిర్ణీత గడువు దాటినా పరిష్కరించకపోవడంతో యాప్‌ను ఉపయోగించడమే ప్రజలు మానేశారు.

**నీరసించిన పురసేవ..**

మున్సిపాలిటీల పరిధిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ గవర్నెన్స్ ఆధ్వర్యంలో పురసేవ యాప్‌ను ప్రవేశపెట్టారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ యాప్ ఏడాది కాకముందే సేవలు అందించడంలో ప్రజలకు దూరమవుతోంది.

**సేవలకు దూరం..**

పురసేవ యాప్ మొబైల్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకొని తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను ఫొటో తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సమస్య తీవ్రతను బట్టి కొన్ని సేవలను తక్షణమే అందించాల్సి ఉంది. ఫిర్యాదులు, ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి పన్ను, భవన నిర్మాణ అనుమతి, అక్రమ భవన నిర్మాణ జరిమానా, పౌరసేవా కేంద్రం, సేవా స్థాయి సమయం, పురసేవ యాప్ సిబ్బందితో మాట్లాడే అవకాశం ఉన్నప్పటికీ సిబ్బంది స్పందించడం లేదు. అనేక



పలాస ప్రభుత్వాస్పత్రి పక్కన పేరుకుపోయిన చెత్త

సమస్యలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. మున్సిపాలిటీల్లో విద్యుత్ సమస్యలు, తాగునీటి సరఫరా, కాలువల్లో చెత్త తీయకపోవడం, కల్వర్టుల వద్ద రంధ్రాలు ఏర్పడడం, వైద్యసేవలు, వీధి రోడ్లు గతుకులమయం కావడం, పిచ్చికుక్కలు స్వైర విహారం చేయడం, డాబా ఇళ్లకు విద్యుత్ వైర్లు తాకడం, మున్సిపాలిటీలో అత్యధికంగా ప్లాస్టిక్ వినియోగించడం, బర్త్, డెత్ సర్టిఫికెట్లు సకాలంలో జారీ కాకపోవడం వంటి సమస్యలు పేరుకుపోయినా పట్టించుకునే వారే కరువయ్యారు.

**జిల్లాలో ఇదీ పరిస్థితి..**

జిల్లాలో శ్రీకాకుళం నగర పాలక సంస్థలో 36 వార్డులు, పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో 25 వార్డులు, రాజాం మున్సిపాలిటీలో 20 వార్డులు, పాలకొండ మున్సిపాలిటీలో 20 వార్డులు, ఆమదాలవలసలో 23 వార్డులు, ఇచ్ఛాపురంలో 23 వార్డులు ఉన్నాయి. వీటిలో అనేక మంది ప్రజలు పురసేవ యాప్‌ను గత 8 నెలలుగా వినియోగిస్తున్నారు. సమస్యలను అప్‌లోడ్ చేస్తున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



పలాస కాంప్లెక్స్ వద్ద కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తీసి వదిలేసిన దృశ్యం




పురసేవలో చేసిన ఫిర్యాదుకు కేటాయించిన నంబర్

**స్పందించలేదు..**



మాది పలాస–కాశీబుగ్గ పట్టణంలో వివేకానంద కాలనీలో ఉన్న ఓ ఇంటి ముందు రోడ్డుకు ఆనుకొని మెట్లు నిర్మించడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయమై ఈ నెల 6న ఉదయం 9.20 గంటలకు పురసేవలో ఫిర్యాదు చేశాను. ఆగస్టు 19 వచ్చినా పరిష్కారం కాలేదు. ఇదే విషయం తరచూ యాప్‌లో అధికారులకు వివరణ కోరినా పట్టించుకోవడం లేదు. చెత్త తొలగించకపోవడం, పార్కింగ్ సమస్యపైనా ఫిర్యాదు చేస్తే ఇదే పరిస్థితి ఎదురైంది. తక్షణమే చర్యలు చేపట్టాలని కాల్‌సెంటర్‌లో మాట్లాడినా ఫలితం లేకపోయింది.

– తమ్మినేని రామకృష్ణ, పురసేవ ఫిర్యాదుదారుడు, వివేకానంద కాలనీ, పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ

**చర్యలు చేపడతాం**

పురసేవలో ఇంటి నుంచే ఫిర్యాదు నమోదు చేసి పరిష్కారం పొందవచ్చు. వివేకానంద కాలనీ సమస్య మా దృష్టికి వచ్చింది. కొద్దిరోజుల్లో చర్యలు చేపడతాను. ప్రజా రవాణాకు ఇబ్బందులు కలిగించే నిర్మాణాలు చేపడితే వాటిపైనా జరిమానా విధించి రవాణాకు అడ్డు తొలగిస్తాం. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల యాప్‌లో పరిష్కారాలు చూపలేకపోయాం.

– పిళ్ల జగన్మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్, పలాస–కాశీబుగ్గ

# పరిహారం ఇవ్వాల్సిందే

- అధికారులకు తేల్చిచెప్పిన సింగిడి దళిత నిర్వాసితులు

భామిని:

పూర్తిస్థాయిలో పరిహారం కోసం ప్రాణాలైనా అర్పిస్తామని, తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేదిలేదని సింగిడి దళిత నిర్వాసితులు అధికారులకు తేల్చిచెప్పారు. మంగళవారం పాలకొండ ఆర్డీఓ రెడ్డి గున్నయ్య భామిని మండలం సింగిడి దళితుల కాలనీని సందర్శించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలకు పరిహారాలు చెల్లించకుండా, వాటిపై ఉన్న చెట్లకు మాత్రమే పరిహారం చెల్లిస్తామనడం భావ్యం కాదన్నారు. రిజర్వాయర్ దెబ్బకు సర్వం కోల్పోయిన దళితులపై నిర్లక్ష్యం తగదన్నారు. పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించే వరకు పోరాటం ఆగదన్నారు. అనంతరం ఆర్డీఓ రెడ్డి గున్నయ్య మాట్లాడుతూ సింగిడి దళితులకు చెందిన చెట్టు–పట్టా భూముల్లో చెట్లకు మాత్రమే పరిహారాలు చెల్లిస్తామని స్పష్టం చేశారు.

సింగిడి దళిత కాలనీకి చెందిన 36 మందికి రూ.3.83లక్షలు పరిహారం చెల్లిస్తామన్నారు. దళిత కాలనీని నిర్వాసిత గ్రామంగా గుర్తించలేదని, పునరావాస పరిహారాలు అందవన్నారు. కాలనీలో గృహాలను సర్వే చేసినంత మాత్రాన పరిహారాలు ఇవ్వాలని లేదన్నారు. పనులను అడ్డుకోవడం తగదన్నారు. కార్యక్రమంలో బురుజోల సర్పంచ్ ఝాన్సీరాణి, నిర్వాసితుల సంఘ నాయకులు పారిశర్ల గణపతి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ మజ్జి సంజీవ్, భామిని తహసీల్దార్ బంకిపల్లి సత్యం, డి.ఎస్.ఓ లిల్లీపుష్పనాథం, ఆర్ఐ ఎస్.రాంబాబు, వీఆర్ఓ సంజీవ్, వంశధార ఈఈ విజయకుమార్, డీఈఈ సీతారాం, సైట్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, పోలీసులు పాల్గొన్నారు.



ఆర్డీఓను నిలదీస్తున్న సింగిడి నిర్వాసితులు

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



స్పిల్‌వే పనులు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ ఈఈ గోపాలరాజు

హిరమండలం: వంశధార రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని క్వాలిటీ కంట్రోల్ ఈఈ గోపాలరాజు ఆదేశించారు. గొట్టా బ్యారేజ్ వద్ద చేపడుతున్న స్పిల్‌వే, హెడ్ రెగ్యులేటర్ పనులను మంగళవారం పరిశీలించారు. పనుల ప్రగతి, నాణ్యతపై వంశధార అధికారులు, కాంట్రాక్టర్లకు పలు సూచనలిచ్చారు. ఈయనతో పాటు డీఈ బ్రహ్మానందరావు, ఏఈ హరీష్ ఉన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

మందస: సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని రిటైర్డ్ అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఎస్.సత్యకేశవరావు(శ్రీకాకుళం), హెచ్ఆర్‌డీ జిల్లా మేనేజర్ సిరిమంతి మోహనరావు సూచించారు. జిల్లాలోని పీఓటీలకు మందస మండలంలోని కుంటికోట సమీపంలోని గిరిజన యువత శిక్షణ కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం పాశుపతాస్త్రం వంటిదన్నారు. యార్ట్ ఎన్‌జీఓ కార్యదర్శి కె.ఎన్.స్వామి మాట్లాడుతూ చట్టంలోని నిబంధనలు, వాటి పాత్ర, దరఖాస్తుదారునికి సమాచారం ఎలా ఇవ్వాలో వివరించారు.



మాట్లాడుతున్న సత్యకేశవరావు, మోహనరావు

# రాయితీలు సద్వినియోగం చేసుకోండి

- నాబార్డు ఏజీఎం వాసుదేవన్

వజ్రపుకొత్తూరు:

ఉద్యానవన శాఖ అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు ఏజీఎం ఎండీ వాసుదేవన్ కోరారు. వజ్రపుకొత్తూరు మండలం రెయ్యిపాడు, తేపల్లి గ్రామాల్లో మంగళవారం నాబార్డు సహకారంతో హ్యూమన్ డవలప్‌మెంట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యానవన రైతులకు ఎంటీటీ –1 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ నాబార్డు సహకారంతో చెరువుల్లో చేపల పెంపకానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం హైబ్రిడ్ పీకేఎం రకానికి చెందిన 1500 మునగ మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వచ్చిన సోయిల్ హెల్త్ కార్డులను హెచ్‌డీఎస్‌ఏ సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసి డ్రిప్ యంత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేవీకే మత్స్యశాఖ అధికారి బాలకృష్ణ, హెచ్‌డీఎస్ఏ సంస్థ డైరెక్టర్ పి.వి.రమణ, కోఆర్డినేటర్ బి.వెంకట్, విజయగణపతి రైతు క్లబ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



హెల్త్ కార్డులు అందిస్తున్న నాబార్డు ఏజీఎం వాసుదేవన్


## చట్టం ముందు అందరూ సమానులే

- ఎస్పీ త్రివిక్రమవర్మ

కాశీబుగ్గ: తప్పుగా ప్రవర్తిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానులేనని ఎస్పీ త్రివిక్రమవర్మ స్పష్టం చేశారు. మంగళవారం కాశీబుగ్గ పోలీస్ డివిజనల్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాశీబుగ్గలో రేణుకేశ్వరరావు అనే క్రైం కానిస్టేబుల్‌పై దాడి విషయమై ఎస్పీ స్పందిస్తూ పోలీసులైనా, సామాన్యులైనా తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కానిస్టేబుల్ అటువంటి ప్రాంతానికి వెళ్లడం, అక్కడ మద్యం సేవించడం తప్పుడు కార్యక్రమని, ఇదే విషయంలో ఆయనపై దాడిచేసిన నిందితుల కోసం సైతం గాలిస్తున్నామని, త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు.



మాట్లాడుతున్న ఎస్పీ త్రివిక్రమవర్మ



- చిన్నారుల జీవితాల్లో వైరల్‌గా మారుతున్న వీడియో గేమ్స్..
- ఆండ్రాయిడ్ ఫోన్స్‌రాకతో చిన్నారులపై పెరిగిన ఒత్తిడి
- నియంత్రణలో తల్లిదండ్రుల పాత్రే కీలకమంటున్న సైకాలజిస్టులు..
- మేలుకోకుంటే ముప్పే..



# ఆ ఆటలు... ప్రాణాలు తీస్తాయి..!

పిల్లలు.. సెల్‌లో ఆటలే కదా ఆడుతున్నారని ఊరుకుంటే.. కొద్ది రోజులకు మానసిక దివ్యాంగులుగా మారుతారు.. ఒత్తిడికి గురవుతారు.. భవిష్యత్ అంధకారంగా మారుతుంది.. కొన్ని సార్లు ప్రాణాలు కూడా తీసుకుంటారని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్లలో వీడియోగేమ్‌లు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని.. చదువులకు దూరం చేస్తూ మానసిక, శారీరక వ్యాయామాన్ని దూరం చేసి జీవితాలను ఛిద్రం చేస్తున్నాయని చెబుతున్నారు. వీడియో గేమ్‌లకు పిల్లలను దూరం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని... మేలుకోకుంటే ముప్పు తప్పదంటున్నారు. – శ్రీకాకుళం

**బ్లూ** వేల్ చాలెంజ్ గేమ్... ఇది ఒక ఆన్‌లైన్ వీడియో గేమ్. 50 రోజుల పాటు సాగే బ్లూవేల్ ఆన్‌లైన్ గేమ్‌లో చివరి టాస్క్ ఆత్మహత్య చేసుకోవడం. ఈ గేమ్‌లో లీనమై ఇటీవల మహారాష్ట్రలో ఒకరు, పశ్చిమబెంగాళ్‌లో మరొక పాఠశాల విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ తరహా వీడియో గేమ్‌లు చిన్నారులపై ఎంతటి ప్రభావం చూపుతున్నాయో ఈ రెండు ఘటనలే నిదర్శనం. కాసేపు వినోదం కోసం ఆడే ఆటలు మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఇటీవల చోటుచేసుకున్న ఈ ఘటనలతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయినా వారి పిల్లల సంతోషాన్ని కాదనలేక తప్పనిసరి పరిస్థితుల్లో వాటి నియంత్రించడంలో విఫలమవుతున్నారు. మానసిక వైద్యులు మాత్రం ఈ తరహా పరిస్థితుల నుంచి పిల్లలను దూరంచేయకుంటే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు.

## వైరల్‌గా మారుతున్న వీడియో గేమ్స్..

అందుబాటులోకి వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం అదే స్థాయిలో మానవమనుగడకు ముప్పుగా పరిణమిస్తోంది. వయస్సు, లింగభేదంతో తేడా లేకుండా అందరినీ ప్రభావితం చేస్తోంది. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన విద్యార్థుల జీవితాలను వీడియో గేమ్‌లు ఛిద్రం చేస్తున్నాయి. గతంలో ఈ తరహా గేమ్స్ కేవలం ధనిక వర్గాలకే పరిమితం కాగా... ప్రస్తుతం అందరి వద్ద హస్త భూషణంగా మారిన ఆండ్రాయిడ్ ఫోన్‌లతో ఈ సంస్కృతి మరింత పెరిగింది. ఒకసారి ఆడితే చాలు మనకు తెలియకుండానే బానిసలైపోవడం ఖాయం. ఇంట్లో ఖాళీగా ఉండే ఆండ్రాయిడ్ ఫోన్‌లలో వింత వింత వీడియో గేమ్స్‌ను డౌన్‌లోడ్ చేస్తున్న చిన్నారులు వాటిలో పూర్తిగా నిమగ్నమైపోతున్నారు. చివరికి ఆహారం తీసుకునేందుకు విముఖత చూపే స్థాయికి దిగజారిపోతున్నారు. తాజాగా ఇంటర్నెట్‌ను అనుసంధానం చేస్తూ అందుబాటులోకి వచ్చిన ఆన్‌లైన్ వీడియో గేమ్‌లు మరింత ప్రమాదకారిగా మారాయి. ఒక్కసారి అలవాటు పడితే రోజుల తరబడి అదే ధ్యాసలో పిల్లలు ఉండిపోతున్నారు. తక్కువ మొత్తానికే రోజుల తరబడి ఇంటర్నెట్ వాడుకునే అవకాశం కల్పించడంతో తల్లిదండ్రులు అంతగా పట్టించుకోవడం లేదు.

ఇదే అదునుగా ఇంట్లో చిన్నారులు నెట్‌కు అనుసంధానమై గేమ్స్ భూతంలో చిక్కుకుంటున్నారు. ఇలా రెండో తరగతి చదువుతున్న పిల్లల నుంచి ఇంటర్మీడియెట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వరకు ఈ తరహా ఉచ్చులో చిక్కుకుంటున్నారు. మధ్యతరగతి, ధనిక వర్గాలన్న బేధం లేకుండా ఈ సంస్కృతి పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

## తల్లిదండ్రులే చెక్ చెప్పాలి...

వీడియో గేమ్స్‌నుంచి చిన్నారులు, విద్యార్థులను దూరం చేయడంలో తల్లిదండ్రుల పాత్రే కీలకమని సైకాలజిస్టులు పేర్కొంటున్నారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఆడే చాలా రకాల క్రీడలు ఆడేందుకు ఉన్నా... పాశ్చాత్య సంస్కృతిలో అందుబాటులోకి వచ్చిన వీడియేగేమ్‌ల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని చెబుతున్నారు. కేవలం తమ పిల్లల విద్యాభివృద్ధిపైనే కాకుండా వారి అభిరుచులు, అలవాట్లపై దృష్టి సారించి బహిరంగ క్రీడల్లో ప్రోత్సహించాలని కోరుతున్నారు. దీనివల్ల పిల్లల్లో మానసిక ఉల్లాసం పెరిగి చదువులో ఏకాగ్రత పెరుగుతోంది. ప్రతిరోజు వ్యాయామం చేయించడం, శారీరక ఆలస ఉంటే క్రీడల్లో ప్రోత్సహించడం చేయాలి.

- చిన్నతనంలో కదలకుండా ఒకే చోట కూర్చుని ఆడే వీడియో గేమ్స్ వల్ల ఆరోగ్యపరంగా తీవ్ర దుష్పరిణాలు సంభవిస్తాయి.
- మానసికంగా.. శారీరకంగా ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది.
- కండరాలు అభివృద్ధి తగ్గిపోతుంది.
- నరాల వ్యవస్థ దెబ్బతింటుంది.
- నెక్‌పెయిన్, అర్థరైటిస్, వీక్‌నెస్ వంటి రోగాలు వ్యాప్తి చెందుతాయి.
- కణజాలం పునరుత్పత్తి తగ్గిపోతుంది.

## వీడియో గేమ్స్‌తో దుష్పరిణామాలు ఇవే...

- ఉత్సాహం తగ్గిపోయి.... నిరుత్సాహం ఆవహిస్తుంది.
- నిద్ర పట్టకపోవటం వంటి సమస్యలు తలెత్తడంతో పాటు నిద్రలో ఇవే ఆలోచనలు వెంటాడుతుంటాయి.
- జ్ఞాపకశక్తిని కోల్పోతారు. ఏకాగ్రత దెబ్బతింటుంది. చివరికి ఏం చేస్తున్నారో తెలియని అయోమయ స్థితికి చేరుకుంటారు.
- పక్కన్న కూర్చున్న వారిని సైతం పట్టించుకోరు. దీంతో మానవ సంబంధాలు దెబ్బతింటాయి.
- ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది.కోపం, ఉద్రేకం అధికమవుతాయి.

## సంప్రదాయ క్రీడల్లో ప్రోత్సహించాలి...



ప్రస్తుతం తల్లిదండ్రులు కేవలం చదువు, ఉద్యోగంపైనే దృష్టి సారిస్తున్నారు. తమ పిల్లలు బాగా చదువుతున్నారా...? లేదా...? అన్నదే కాకుండా వారి అలవాట్లను పరిశీలించాలి. ప్రధానంగా వీడియో గేమ్‌లు ఆడే చిన్నారుల్లో మార్పు తీసుకురావాలి. ప్రస్తుతం వీడియే గేమ్స్ ఆడే కల్చర్ బాగా పెరిగింది. పిల్లలు ఇంట్లోనే ఉంటూ ఆడుకుంటారు కదా అని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఒక్కసారి ఈ గేమ్ ఆడేందుకు అలవాటు పడితే వారిని అంత వేగంగా బాహ్య ప్రపంచంలోకి తీసుకురాలేం. ఇంట్లో ఉన్నది కొద్ది సమయమే అయినా మన సంస్కృతికి సంబంధించిన క్రీడల్లో ప్రోత్సహించాలి.

– ఎం.మురళీధరరావు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## మానసిక సమస్యలు ఉత్పన్నం



పూర్తిగా మెదుడుకు సంబంధించి వీడియో గేమ్స్‌ను ఆడటం వల్ల చిన్నారులు తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా మానసికంగా బలహీనంగా మారుతారు. చిన్న వయస్సులోనే దృష్టి లోపం వస్తుంది. తలనొప్పి వంటి వ్యాధులు అనుబంధ క్రమంలో వ్యాప్తి చెందుతాయి. మానసికంగా సమస్యలు కొనితెచ్చుకోవటం వల్ల చదువులో వెనుకబడతారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న వారికి కౌన్సెలింగ్ ఇప్పించి వారి అలవాట్లను మారేలా చేయాలి. లేకపోతే బ్లూ వెల్‌గేమ్ తరహా పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలి.

– ఎస్.సూర్యనారాయణ, సైకాలజిస్టు

# సృజనకు సత్కారం

- డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్-2017 అవార్డుల పోటీ
- ఆన్‌లైన్‌లో ఎంట్రీలు పంపేందుకు 31 ఆఖరు తేదీ

**నరసన్నపేట:**

బాలలు తమ సృజనాత్మకతను, సరికొత్త ఆలోచనలను ఆవిష్కరించేందుకు నేషనల్ ఇన్నోవేషన్(ఎన్ఐఎఫ్) అవకాశం కల్పిస్తోంది. దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్–2017 పేరిట జాతీయ స్థాయి అవార్డులు అందించనున్నారు. ఈ వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

### కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అనేది కేంద్ర సాంకేతిక శాఖకు చెందిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. ఇది హనీబీ నెట్‌వర్క్, ఎస్ఆర్ఐఎస్టీ, సీబీఎస్సీ సహకారంతో పోటీలు నిర్వహిస్తోంది. 2008 నుంచి ఈ సంస్థ పోటీలు నిర్వహిస్తోంది. గత తొమ్మిదేళ్ల కాలంలో 201 అవార్డులు ప్రదానం చేశారు. ఈ కాలంలో 1.55 లక్షల ఎంట్రీలు వచ్చినట్లు వెబ్‌లైట్ ద్వారా తెలుస్తోంది.

### కలాం జయంతి సందర్భంగా..

ఏటా అక్టోబర్ 15న అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని పిల్లల సృజనాత్మక, వినూత్న ఆవిష్కరణల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆ రోజు ఈ అవార్డులు పొందిన ప్రాజెక్టులు, ఆలోచనలు, ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుంది.



ఎన్ఐఎఫ్ వెబ్‌సైట్ ముఖ చిత్రం

### అవార్డుల లక్ష్యమిదే..

- ప్రతి విద్యార్థిలో సృజనాత్మకత దాగి ఉంటుంది. కానీ వారు మౌలిక ప్రశ్నలు వేయడాన్ని ఎందుకు ఆపాలి, పాత ప్రాజెక్టులు ఆలోచనల్లోనే ఎందుకు ఉండాలి. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను పెంచి సామాజిక నాయకులుగా ఎదిగేలా చేయడం కార్యక్రమం ఉద్దేశం.
- విద్యార్థుల కుటుంబాలు, ఇరుగు పొరుగు, అలాగే సామాజికంగా వెనుకబడిన వారి సమస్యలను పరిష్కరించే ఆలోచనలు బాలలు చేయగలగాలి. సంప్రదాయక విజ్ఞానాన్ని, విధానాలను నేర్చుకునేందుకు ప్రోత్సాహమివ్వాలి. ఈ లక్ష్యంతోనే పోటీలు నిర్వహిస్తున్నారు.

### వీరే అర్హులు..

- పోటీల్లో 12 వ తరగతి విద్యాస్థాయి వరకూ లేదా 17 సంవత్సరాల వయసు గల బడి లోని విద్యార్థులు లేదా బడి వెలుపల పిల్లలు పాల్గొనే అవకాశం ఉంది. సైన్స్ విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు.
- విద్యార్థులు వారి సొంత సృజనత్మక ఆలోచనలను, ఆవిష్కరణను పంపాలి. ఎంట్రీలను ఈ నెలాఖరులోగా అందజేయాలి. అన్ని విద్యా సంస్థల్లోని విద్యార్థులు పాల్గొనవచ్చు. ఒకరు ఎన్ని ఆలోచనలు. ఆవిష్కరణలు అయినా పంపవచ్చు. బృందాలుగా కూడా సమర్పించవచ్చు.
- ఈ నెల 31 లోపు గడువు తర్వాత వచ్చే ఎంట్రీలను వచ్చే సంవత్సర పోటీలకు పరిగణనలోకి తీసుకుంటారు.

### ఆన్‌లైన్‌లో ఎంట్రీలు ఇలా...

- ★ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా అధికార వెబ్‌సైట్ ఎన్ఐఎఫ్.ఓఆర్‌జీ.ఇన్ అనే వెబ్‌సైట్ లో లాగిన్ అవ్వాలి.
- ★ కనిపించే ముఖ చిత్రంలో కింది భాగంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్ కాంపిటేషన్ అనే కాలం క్లిక్ చేయాలి.
- ★ కనిపించే విండోలో సబ్మిట్ బటన్ క్లిక్ చేస్తే అక్కడ ఇగ్నైట్/ఇన్‌స్పైర్ మానిక్ అనే ట్యాగుల్లో ఇగ్నైట్ క్లిక్ చేయాలి.
- ★ అక్కడ మీ వివరాలు, మీ ఐడియా నమోదు చేయాలి. మీ ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలు అప్‌లోడ్ చేయాలి. పక్కనే ఉన్న క్యాప్చ కోడ్ నమోదు చేసి సబ్‌మిట్ క్లిక్ చేయాలి.
- ★ మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ సందర్శించండి. 2008 నుంచి 2016 వరకూ పొందిన అవార్డులు వారి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు. దీని ద్వారా పోటీల్లో పాల్గొనేవారికి ఓ అవగాహన ఉంటుంది.

# కాలం చేసిన గాయం


రాజుల కాలంలో వారి తల్లిదండ్రులు నిర్మించిన భవంతి


శిథిలావస్థకు చేరుకున్న భవంతి


బస్టాండ్‌లో పనికోసం దీనంగా కూర్చున్న రేణుక

**వజ్రపుకొత్తూరు రూరల్:** పై చిత్రంలోని భవంతి చూశారా. రాజుల కాలంలో దర్జాగా నిర్మించిన ఈ ఇంటికి ఆ పక్క చిత్రాల్లో కూలి పనులు చేస్తున్న వారే యజమానులు. కాలం చేసిన గాయం ఏ స్థాయిలో కుటుంబాలను దిగజార్చేస్తుందో చెప్పడానికి వీరే ఉదాహరణ. వజ్రపుకొత్తూరు గ్రామానికి చెందిన శేఖర్, రేణుక,ప్రభాకర్, జ్యోతిలది దీనగాథ. వీరి తల్లిదండ్రులు కదంబాల చిరంజీవి, సరోజినిలకు నలుగురు సంతానమైతే శేఖర్, రేణుకలు చిన్నవారు. చిరంజీవి బిళాయిలోని స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం చేసేవారు. దీంతో వీరి బాల్యం చాలా హాయిగా గడిచిపోయింది. మానసిక వైకల్యం ఉన్నా ఏ సమస్యా లేనట్టుగానే వీరిని తల్లిదండ్రులు చూసుకున్నారు. కానీ అదే సమయంలో తల్లిదండ్రులిద్దరూ చనిపోవడంతో వీరి బతుకు మారిపోయింది. కొద్దికాలం బిళాయిలో బంధువుల ఇంటి వద్ద ఉండి అనంతరం స్వగ్రామానికి చేరుకున్నారు. ఆదరించే వారు లేకపోవడంతో శ్రమనే నమ్ముకున్నారు. నలుగురు సంతానంలో పెద్ద కుమారుడు ప్రభాకర్ స్థానికంగా ఉన్న మద్యం షాపులో పనిచేస్తున్నాడు. మరో కుమారుడు శేఖర్ చిన్న చిన్న వెల్డింగ్ షాపుల్లో పనిచేసుకుంటున్నాడు. జ్యోతి ఇంటి దగ్గర ఉంటుంది. రేణుక వజ్రపుకొత్తూరులో ఉన్న కిరాణాషాపులు, ఇళ్లకు సామాన్లను మోసుకెళ్తూ ఆ డబ్బుతో బతుకుతున్నారు. వైకల్యాన్ని లెక్క చేయకుండా కష్టాన్ని నమ్ముకుని వీరు బతుకు బండి లాగుతున్నారు. శేఖర్‌కు మాత్రమే వివాహం కాగా మిగిలిన వారు ఆ భాగ్యానికి కూడా నోచుకోలేదు. ఒకప్పుడు రాజభోగాలు అనుభవించినా కాలం చేసిన మాయ వారి బతుకులనిలా మార్చేసింది. వీరి స్వగ్రామంలో కోటలా ఉన్న భవంతిని చూస్తే ఎవరైనా రాజ వంశీయులని అనుకుంటారు. గతంలో పంట పొలాలు, జీడి తోటలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు అనారోగ్యం పాలవడంతో వాటిని అమ్ముకున్నారు. వీరు బిళాయిలో ఉండేటప్పుడు భవంతిలా కనిపిస్తున్న ఇళ్లు అప్పట్లో మండల అభివృద్ధి కార్యాలయంగా ఉండేది. ప్రస్తుతం భవంతి పై గదులు శిథిలావస్థకు చేరుకొని కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వర్షపు నీటితో తడిచి కింద గదులు సైతం ముద్దవుతూ అవే గదుల్లో వీరు దినదినగండంగా జీవితాన్ని గడుపుతున్నారు.


వాటర్ క్యాన్ మోస్తున్న రేణుక


వెల్డింగ్ పనిచేసుకుంటున్న శేఖర్

శ్రీకాకుళం | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

# ఉన్నత విద్యకు మంగళం?

- కేజీబీవీల్లో ఇంటర్‌విద్యపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- మూడునెలలైనా వీటి ఊసెత్తని అధికారులు
- ఉన్నత చదువులకు పేద బాలికలు దూరం
- ప్రతిపాదనలకే నేతల హామీలు పరిమితం



సీతంపేట కేజీబీవీ

**సీతంపేట:** బాలికల ఉన్నత విద్యకు ఎంతో కృషిచేస్తున్నామని ప్రభుత్వ నేతలు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మారుతున్నాయి. ఉన్నత విద్యకు కృషి చేస్తామని చేస్తున్న ప్రకటనలు.. అమలుకు నోచుకోవడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ హామీ పక్కాగా అమలు చేసిన దాఖలా కనిపించడం లేదు. దీనిలో భాగంగా విద్యారంగం ఇంకా వెనుకబాటుకు గురవుతోందనే ఆరోపణలు లేకపోలేదు. బాలికా విద్య దయనీయంగా మారింది. కస్తూర్బా పాఠశాలల్లో పదోతరగతి పూర్తయ్యాక చాలా మంది బాలికలు చదువు ఆపేయాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఫలితంగా బాల్యవివాహాలు కూడా పెరుగుతున్నాయి. పేదవర్గాల బాలికల్లో ఉన్నత విద్య కొనసాగింపునకు డివిజన్‌కు రెండు లేదా నియోజకవర్గానికి ఒక కేజీబీవీ పాఠశాల స్థాయిని పెంచుతున్నట్టు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. ఈ మేరకు ఈ ఏడాది ప్రభుత్వ కళాశాలలను ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. కానీ విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలైనా దాని ఊసేలేదు.

**ముందుకు పడని అడుగులు**

జిల్లాలో 35 కేజీబీవీల్లో (కస్తూర్బా పాఠశాలల్లో) సుమారు 5 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. జిల్లాలో 38 మండలాల్లో ఇంచుమించు కేజీబీవీలు ఉన్నాయి. విద్యార్థినులు చదువు మానేయకుండా ఉండడానికి, డ్రాపవుట్లు, బడిఈడు పిల్లలను బడిలో చేర్పించడానికి వీటిని ఏర్పాటు చేశారు. మూడు నుంచి పదోతరగతి వరకు పాఠశాలలు నడుస్తున్నాయి. పదోతరగతి నుంచి ఇంటర్మీడియెట్ స్థాయిని పెంచేందుకు జిల్లాలో డివిజన్‌కు రెండు చొప్పున ఎంపిక చేశారు. కొద్దిరోజుల కిందట కేజీబీవీ ప్రిన్సిపాళ్ల సమీక్ష సమావేశాల్లోనూ ఉన్నతాధికారులు వెల్లడించారు. కారణాలు ఏవైనా ఉన్నత విద్య కళాశాలలు ముందడుగు వేయలేదు. రాష్ట్రంలో ఎక్కడా కళాశాలలు ప్రారంభం కాని పరిస్థితి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలపై ఆశలకు నీళ్లు చల్లినట్టయింది.

**ఇంటర్ విద్యకు పేదవర్గాలు దూరం**

ఆర్థిక స్తోమత లేని వారు, అనాథలు, బడిబయట బాలికలకు విద్యను అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మండల కేంద్రాల్లో కేజీబీవీలను ఏర్పాటు చేశాయి. కేజీబీవీల్లో ఉన్నత విద్యలేకపోవడంతో అనేక మంది విద్యార్థులు పదోతరగతికే పరిమితమవుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇంకా డ్రాపౌట్లుగా మారుతున్నారు. ఈ ఏడాది రెండు వందల మందికి పైగా గిరిజన బాలికలకు ఇంటర్ సీట్లు లభించకపోవడంతో డ్రాపవుట్లుగా మారిన పరిస్థితి. ఈ క్రమంలో నిరక్షరాస్యులైన కొంతమంది తల్లిదండ్రులు 15, 16 ఏళ్లకే వాళ్లకు వివాహాలు జరిపించేస్తున్నారు.

**పేద బాలికలపై ప్రభుత్వ నిర్లక్ష్యం**



ఈ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రకటనలు తప్ప అమలుకు నోచుకోవడం లేదు. నిరుపేద బాలికలకు ఇంటర్మీడియెట్ విద్య ఎంతో అవసరం. కేజీబీవీ పాఠశాలల్లో ఇంటర్మీడియెట్ పెడితే ప్రయోజన కరంగా ఉండేది. గిరిజన విద్యార్థినులకు కూడా ఉపయోగపడేది. ఇప్పటికైనా స్పందించాలి.

– విశ్వసరాయి కళావతి,పాలకొండ ఎమ్మెల్యే

**ఆర్‌వీఎం పీవో ఏమన్నారంటే...**

ఈ విషయమై ఆర్‌వీఎం పీవో త్రినాథరావు మాట్లాడుతూ.. డివిజన్‌కు ఒక కేజీబీవీలో ఇంటర్మీడియెట్ కళాశాలకు ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు.

## దేశ భవిష్యత్ యువతదే

- సివిల్స్ టాపర్ రోణంకి గోపాలకృష్ణ




గోపాలకృష్ణను సన్మానిస్తున్న నిర్వాహకులు

**శ్రీకాకుళం అర్బన్:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సివిల్స్ టాపర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. శ్రీకాకుళంలోని శర్వాణి విద్యాలయ సంస్థ అధినేత అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువతదేనన్నారు. జీవితంలో చాలా ఆటుపోట్లు వస్తాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కాలాన్ని వృథా చేయకూడదన్నారు. విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు కలత చెందొద్దని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని వైపు అడుగేయాలన్నారు. శర్వాణి విద్యాలయ అధినేత అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. గోపాలకృష్ణను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. వెనుకబడిన జిల్లా నుంచి ఆర్థిక, సామాన్య పరిస్థితులకు ఎదురొడ్డి సివిల్స్ విజేతగా నిలవడం సంతోషకరమన్నారు. శర్వాణి విద్యాలయ హెడ్మిస్ట్రెస్ కె.రేఖ మాట్లాడుతూ బలమైన కోరిక, దృఢమైన సంకల్పం, అనన్యమైన ప్రతిభ, ఆత్మవిశ్వాసం ఉంటే విజయం వెంట ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, విద్యావేత్త బరాటం గోవిందరావు, ఉపాధ్యాయుడు కోరాడ వైకుంఠరావు, శర్వాణి విద్యాలయ కరస్పాండెంట్ అంధవరపు ఆంజనేయులు, ప్రతినిధులు పి.భారతీ రమేష్, రోణంకి గోపాలకృష్ణ సోదరుడు రోణంకి కోదండరాం, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శిగా రాధాకృష్ణ

**శ్రీకాకుళం అర్బన్:** ఆర్టీసీ కార్మిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శిగా పప్పల రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్టీసీ కార్మిక పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.వరహాల నాయుడు ఆధ్వర్యంలో విజయవాడలోని కెబిఎన్ నాని భవన్‌లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి పప్పల రాధాకృష్ణ, బీఎల్‌పీ రావు, ఎస్.సిమ్మయ్యను ఆర్టీసీ కార్మికపరిషత్ రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన పప్పల రాధాకృష్ణ మాట్లాడుతూ కార్మికపరిషత్ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. త్వరలోనే 13 జిల్లాల్లో పర్యటించి కార్మికుల సమస్యలను తెలుసుకుంటామన్నారు. ఈ మేరకు జిల్లా ప్రతినిధులు సమావేశ వివరాలను మీడియాకు వెల్లడించారు.

## ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ఉచిత శిక్షణ

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** విజయనగరం జిల్లాలో అక్టోబర్ నెల 6 నుంచి జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంటు ర్యాలీలో పాల్గొనే ఆసక్తి గల యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలు సెట్‌శ్రీ ద్వారా నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణకు ఎంపిక కార్యక్రమం శ్రీకాకుళం డివిజన్‌కి ఆగస్టు 31న కోడి రామ్మూర్తి స్టేడియంలోనూ, పాలకొండ డివిజన్‌కి ఆగస్టు 30న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ, టెక్కలి డివిజన్‌కి 31న కాశీబుగ్గ పోలీస్ గ్రౌండ్‌లోనూ జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 08942 240601, 9849913078 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## 24గంటలు విద్యుత్ సరఫరా

- రాష్ట్ర సీఎండీ ఎం.ఎం.నాయక్



రణస్థలం సబ్ స్టేషన్‌లో మాట్లాడుతున్న సీఎండీ

**రణస్థలం:** జిల్లా వ్యాప్తంగా 24గంటలు విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ సీఎండీ ఎం.ఎం. నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని యర్రవరం, రణస్థలం విద్యుత్ సబ్ స్టేషన్లను ఆయనతో పాటు విద్యుత్ డైరెక్టర్ ఆపరేషన్ శేషు కుమార్, సీజీయం సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా విధానం సక్రమంగా ఉండాలని, సరఫరాలో సాంకేతిక సమస్యల పరిష్కారానికి శని, ఆదివారాల్లో మాత్రమే పనులు చేపట్టాలన్నారు. మిగిలిన రోజుల్లో ప్రజలకు కచ్చితంగా 24గంటలు విద్యుత్ సరఫరా అందించాలన్నారు. యర్రవరంలో సబ్ ఆపరేటర్లకు ఎనర్జీ మీటర్ల రీడింగ్ నమోదులో సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌ఈ దత్తి సత్యనారాయణ, డీఈ ఆపరేషన్ చలపతిరావు, డీఎం అండ్ పీ రామకృష్ణ, డీఈ ట్రాన్స్‌పోర్టు నాగేశ్వరరావు, ఏడీ ప్రొటెక్షన్ వెంకటేశ్వరరావు, ఏడీ ఆపరేషన్ మధుకుమార్, ఏఈ బి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి బయోమెట్రిక్ అమలు

- 75 శాతం హాజరు ఉంటేనే రాయితీలు
- బీఆర్‌ఏయూ రిజిస్ట్రార్ గుంట తులసీరావు వెల్లడి



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ గుంట తులసీరావు

**ఎచ్చెర్ల క్యాంపస్:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం, వర్సిటీ అఫిలియేటెడ్ కళాశాలల్లో పీజీ, డిగ్రీ, బీఈడ్, ఇతర విద్యార్థులకు సెప్టెంబర్ 1 నుంచి బయోమెట్రిక్ హాజరు అమలు చేయనున్నట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు వెల్లడించారు. అమరావతిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించిన జ్ఞానభూమి ఫోల్డర్ వినియోగంపై అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ వివరాలను రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం వివరించారు. ప్రస్తుతం జూన్, జూలై, ఆగస్టుకు సంబంధించి హాజరును పాత పద్ధతిలో సాంఘిక సంక్షేమ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖలను అందజేస్తామన్నారు. ఇకపై బయోమెట్రిక్ హాజరు జ్ఞాన భూమి ఫోల్డర్‌లో సీఎం డ్యాష్ బోర్డు, స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ అందజేసే సంక్షేమ శాఖలను అనుసంధానం చేస్తామన్నారు. విద్యాసంవత్సరంలో సరాసరి 75 శాతం హాజరు ఉంటేనే విద్యార్థులకు ప్రభుత్వ రాయితీలు వర్తిస్తాయని స్పష్టంచేశారు. ప్రస్తుతం హాజరు నమోదులో కొన్ని సమస్యలు వస్తున్నాయని, వీటిపైనా చర్చిస్తున్నట్టు వివరించారు. కాగా, 10 మంది అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకానికి త్వరలో నోటిఫికేషన్ జారీచేస్తామని తులసీరావు వెల్లడించారు.

రిజర్వేషన్ రోస్టర్ నిర్ధారణకు సంబంధిత సంక్షేమ శాఖలకు పంపిస్తున్నట్టు అన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లకు సంబంధించి కామర్స్–1, ఎకనామిక్స్–1, లా–2, గణితం–2, సోషల్ వర్కు–1, ఆర్గానిక్ కెమిస్ట్రీ–1, ఇంగ్లిష్–2 పోస్టులకు నోటిఫికేషన్ ఉంటుందన్నారు. 33 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రభుత్వ నిర్ణయం ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. వర్సిటీ క్రీడా మైదానం ఉపాధి హామీ పథకంలో లెవెలింగ్ చేయనున్నట్టు తెలిపారు. మైదానం చదును, 400 రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని వివరించారు.

# సీసీ రోడ్ల పేరుతో దోపిడీ

- అచ్చెన్న అనుచరుల జేబుల్లోకి పేదల డబ్బులు
- ప్రజలను వేధిస్తున్న టీడీపీని ఓడిద్దాం
- ప్రజావసరాలు తీర్చే వైఎస్సార్ సీపీని గెలిపిద్దాం
- నవరత్నాలతో ప్రజలందరికీ భరోసా
- నవరత్నాల సభలో ధర్మాన, తమ్మినేని



ప్రసంగిస్తున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు



సభకు హాజరైన నియోజకవర్గంలోని పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యులు, కార్యకర్తలు

**టెక్కలి:** పేద ప్రజల కోసం ఎన్ఆర్ఈజీఎస్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తే.. ప్రస్తుత టీడీపీ పాలనలో సీసీ రోడ్ల పేరుతో దోపిడీ చేస్తున్నారని, మంత్రి అచ్చెన్నాయుడి తాబేదారు జేబుల్లోకి ప్రజల డబ్బులు వెళ్తున్నాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయ కర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో.. జిల్లాలో తొలిసారిగా నవరత్నాల విస్తృత సభను మంగళవారం నిర్వహించారు. ఇందులో టెక్కలిలో నియోజకవర్గ స్థాయి, బూత్ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావుతో పాటు హైపవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని సీతారాం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూపొందించిన నవరత్నాల సంక్షేమ పథకాల బ్రోచర్లను ఆవిష్కరించారు.

**బూత్‌స్థాయి కమిటీలదే బాధ్యత**

ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను గమనించి వారికి నవరత్నాలతో భరోసా ఇవ్వాలని పిలుపు నిచ్చారు. ఈ బాధ్యత బూత్ స్థాయి కమిటీ సభ్యులపై ఉందన్నారు. వారంతా పార్టీ విజయం కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి బూత్‌స్థాయిలో వ్యక్తులను వైఎస్సార్ కుటుంబంలోకి చేర్చేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. పేద ప్రజల కష్టాలను తెలుసుకునేందు దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో పాదయాత్ర చేశారని, ఇటువంటి విషయాలు ప్రజలకు వివరించాలన్నారు. టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలను తికమక పెట్టేలా చేస్తున్న ప్రచారాలు నమ్మవద్దని స్పష్టంచేశారు.

ఈ సభలో పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి నాగ్, రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజు, యువజన అధ్యక్షుడు ప్రధాన రాజేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి చల్లా రవికుమార్, పలాస సమన్వయ కర్త సీదిరి అప్పలరాజు, పి.ఉమామహేశ్వరరావు, నందిగాం ఎంపీపీ వై.విశ్వశాంతి, జెడ్పీటీసీ కె.బాలకృష్ణ, నాయకులు ఎన్.శ్రీరామ్మూర్తి, సత్తారు ఉషారాణి, వై.చక్రవర్తి, సత్తారు సత్యం, టి.కిరణ్, కె.నారాయణమూర్తి, బి.గౌరీపతి, బి.లక్ష్మినారాయణ, ఎస్.హేమసుందర్, జయరాం, సి.హెచ్.గణపతి, డి.సింహాచలం, పి.వెంకట్రావు పాల్గొన్నారు.

## కర్తవ్య నిర్వహణ చేద్దాం



రాబోయే ఎన్నికల్లో ప్రజలకు అండగా ఉండి కర్తవ్య నిర్వహణ చేద్దాం. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చాక పేద, సామాన్య వర్గాల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేశారు. మళ్లీ అటువంటి పాలన రావాలంటే జగన్మోహన్‌రెడ్డిని సీఎం చేయాల్సిన అవసరం ఉంది. రైతు భరోసా, వైఎస్సార్ భరోసా, 2000 రూపాయల పింఛన్ పథకం, అమ్మఒడి, ప్రతి పేదవానికి పక్కా ఇళ్లు, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, మద్య నిషేధం అంశాలపై క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయాల్సిన బాధ్యత బూత్ స్థాయి కమిటీ సభ్యులపై ఉంది.

**- పేరాడ తిలక్,**
**వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయ కర్త**

## ఆల్ ఫ్రీ బాబుకు బుద్ధి చెబుదాం...



ఎన్నికల ముందు సాధ్యం కాని హామీలను గుప్పించి ఆ తరువాత ప్రజలను మోసగించడమే పనిగా పెట్టుకున్న ఆల్ ఫ్రీ చంద్రబాబుకు బుద్ధి చెబుదాం. దేశ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వం పాలన కొనసాగిస్తోంది. రాబోయే ఎన్నికల రణరంగంలో పార్టీ విజయంలో బూత్ స్థాయి కమిటీలదే కీలక పాత్ర. పార్టీ భారమంతా బూత్ కమిటీలపైనే ఉంది. టీడీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు తగిన గుణపాఠం చెప్పాలి.

**- తమ్మినేని సీతారాం,**
**వైఎస్సార్ సీపీ హైపవర్ కమిటీ సభ్యుడు**

## మెరుగైన విద్యుత్ అందించాలి

- ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ ముదావత్ నాయక్



బుడుమూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న ముదావత్ నాయక్

**లావేరు:** వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించాలని ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ ఎం ముదావత్ నాయక్ ఆదేశించారు. బుడుమూరులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. విద్యుత్ సేవలపై ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సీఎండీ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. చాలా కాలం క్రితం వేసిన విద్యుత్ వైర్లను గుర్తించి మార్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ లైన్లలో బ్రేక్ డౌన్ ఏర్పడితే వెంటనే అధికారులు, సిబ్బంది స్పందించి సమస్య పరిష్కరించాలన్నారు. రైతుల వ్యవసాయ పంపు సెట్లకు ఇచ్చే త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఇవ్వాలన్నారు. ఆయనతో పాటు ఏపీ ఈపీడీసీఎల్ డైరెక్టర్ శేషుకుమార్, సీజీఎం పీవీవీ సత్యనారాయణ, ఎస్ఈ డి.సత్యనారాయణ, డీఈ చలపతిరావు, ఏడీఈ కె.మధుకుమార్, ఏఈ జె.సురేష్‌కుమార్ ఉన్నారు.

## అరసవల్లి మాస్టర్ ప్లాన్ అమలుకు చర్యలు



మాస్టర్‌ప్లాన్‌పై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా రూపొందించిన మాస్టర్‌ప్లాన్ అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి సూచించారు. అరసవల్లి మాస్టర్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో ఆయన మంగళవారం సమీక్షించారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం పుష్కరిణి, అమ్మవారి గుడి దగ్గరలోగల స్థలాన్ని, ఆలయం చుట్టుపక్కల ప్రదేశాన్ని, భోజనశాల ప్రదేశాన్ని అభివృద్ధిచేసే అంశాలను పరిశీలించాలన్నారు. గుడికి ఎదురుగా పుష్కరిణికి వెళ్లే మార్గం పక్కన ఉన్న నివాసాలను మార్చేందుకు అవసరమైన లే అవుట్లు రూపొందించాలని ఆదేశించారు. ఆలయం చుట్టుపక్కల అభివృద్ధికి 1.49ఎకరాలు అవసరమని, ఆ ప్రాంతంలో నివాసం ఉన్నవారిని ఇతర ప్రదేశాలకు మార్చాలన్నారు. ఆలయం సమీపంలో 62 సెంట్లు, చుట్టుపక్కల దాదాపు 2 ఎకరాల వరకు ఉందని, వాటిలో పునరావాసం ఏర్పాటు చేసేందుకు అవకాశముందన్నారు. ఈ సమావేశంలో నగరపాలకసంస్థ కమిషనర్ పి.ఎ.శోభ, జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు, ఆర్డీవో బలివాడ దయానిధి, ఆలయ కార్యనిర్వహణాధికారి వి.శ్యామలాదేవి, శ్రీకాకుళం నగరపాలకసంస్థ టీపీవో కిషోర్, సర్వే సహాయ సంచాలకులు డీబీడీబీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ వ్యాక్సిన్‌లో జిల్లా ప్రథమం

- వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సావిత్రి



గోవిందపురం ఆరోగ్య ఉపకేంద్రంలో తనిఖీ చేస్తున్న సావిత్రి

**లావేరు:** మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ చేయడంలో రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని వైద్యారోగ్యశాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జి.సావిత్రి వెలడించారు. లావేరు మండలంలోని లావేరు పీహెచ్‌సీ పరిధిలోని గోవిందపురం ఆరోగ్య ఉపకేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించి విస్తృత తనిఖీలు చేపట్టారు.గోవిందపురంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి ఎంత మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేశారో పరిశీలించారు. ఆనంతరం సబ్ సెంటరులో పలు రికార్డులను పరిశీలించారు. ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినా మాన్యువల్ రికార్డులు అప్‌డేట్ లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో మాన్యువల్ రికార్డులను కూడా అప్‌డేట్ చేయించాలని లావేరు పీహెచ్‌సీ వైద్యురాలు లావణ్యను ఆదేశించారు. అమెతో పాటు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి బి.జగన్నాథరావు, లావేరు పీహెచ్‌సీ వైద్యురాలు టి.లావణ్య, సీహెచ్‌వో రాజగోపాలరావు, ఈవో సురేష్, పీహెచ్ఎన్ సుకన్య, హెచ్‌వీ హేమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో వైఎస్సార్‌సీపీ విజయం ఆపలేరు

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి



రెడ్డి శాంతి

**ఎల్.ఎన్.పేట:** నంద్యాల ఉప ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు అందరూ తిష్ఠవేసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలుపును అపలేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి స్పష్టంచేశారు. ఆమె మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలే ఇందుకు ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. పాతపట్నంలో జరిగిన ఉపఎన్నికలప్పుడు ఎన్టీఆర్ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసిన లక్ష్మీపార్వతి గెలవకుండా అడ్డుకునేందుకు తెలుగుదేశం పార్టీ, అప్పటి సీఎం చంద్రబాబు ఎన్నో కుట్రలు పన్నారని అయినా లక్ష్మీపార్వతి గెలుపు అపలేకపోయారని గుర్తు చేశారు. నరసన్నపేట ఉపఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధర్మాన కృష్ణదాసు విజయం కూడా అలాంటిదేనన్నారు. ఇప్పుడు నంద్యాలలోనూ అదే జరుగుతుందని వివరించారు. ఓటుకు రూ.3వేల నుంచి రూ.10వేలు వరకు పంచామని, తామే గెలుస్తామని టీడీపీ నేతలు సంబరపడిపోతున్నారని.. నంద్యాల ప్రజలే తగిన బుద్ధి చెపుతారని.. అప్పటివరకూ వేచిచూడాలన్నారు. నోట్లు పంచి ఓట్లు, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కొనుగోలు చేసుకోవడం చంద్రబాబుకు తెలిసినంతగా ప్రపంచంలో మరే నాయకుడికీ తెలియదన్నారు. అధికారం చేపట్టిన తరువాత ఈ మంత్రులందరు నంద్యాలలో ఎన్నిసార్లు పర్యటించారు? నంద్యాలకు ఏమి చేశారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిచే దమ్ముందా అని ప్రశ్నించారు.

## వెబ్‌సైట్‌లో బ్యాక్‌లాగ్ ఉద్యోగాల మెరిట్ జాబితా

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించిన అభ్యర్థుల మెరిట్ జాబితాలు వెబ్‌సైట్‌లో ఉంచామని విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ టి.మల్లికార్జున స్వామి తెలిపారు. srikakulam. ap. gov. in లో వివరాలు ఉంటాయన్నారు. ఈ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఏడు రోజుల లోగా తెలియజేయాలన్నారు.

## ఎఫ్‌డీపీతో అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి

**శ్రీకాకుళం:** బయోటెక్నాలజీ విభాగం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగం అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధికి ఎంత గానో దోహదపడుతుందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ జి.తులసీరావు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.బాబూరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాబోధన శాస్త్రీయ పద్ధతిలో జరగాలన్నారు. సదస్సులో ఆర్.హరిత, ఎస్.ఉదయ్‌భాస్కర్, ప్రదీప్, కె.రేఖ తదితరులు పాల్గొన్నారు.

## కల్లేపల్లిలో 'పొలం పిలుస్తోంది'

**పాత శ్రీకాకుళం:** మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సాగు పద్ధతులు, సందేహాలను వ్యవసాయాధికారి పద్మావతి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుంగ అసిరన్న, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల శ్రీనివాస్, రైతు బండారు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్లాబు వేసిన లబ్ధిదారులకు ప్రాధాన్యం


మాట్లాడుతున్న సర్పంచ్ రామశేషు

**గార:** ఇంటి శ్లాబులు వేసి మూడేళ్లగా బిల్లులు కోసం ఎదురు చూస్తున్న వారికి ప్రాధాన్యమివ్వాలని శ్రీకూర్మం సర్పంచ్ బరాటం రామశేషు కోరారు. మంగళవారం శ్రీకూర్మం మేజర్ పంచాయతీలో ఎన్టీఆర్ గృహనిర్మాణ లబ్ధిదారుల గుర్తింపుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం వచ్చాక కాలనీ ఇళ్లు వస్తుందన్న ఆశతో పంచాయతీలో 400 మంది శ్లాబులు వేసి బిల్లుల కోసం చూస్తున్నారని, ఇళ్ల కేటాయింపులో వీరికి అవకాశమివ్వాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ శంకరరావు, పంచాయతీ ఈవో కేవీవీ జగన్నాథం, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## వేలం పాటకు స్పందన కరువు

**గార:** పౌరసరఫరాల శాఖ సీజ్ చేసిన బియ్యం, నూకలు, తౌడుకు సంబంధించి మంగళవారం వేలం నిర్వహిూంచగా స్పందన కరువైంది. శ్రీకూర్మంలోని ముత్యాలమ్మ మోడరన్ రైస్ మిల్లులో 73 బస్తాల బియ్యం, 6 బస్తాల నూకలు, 15 బస్తాల తౌడును రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వేలం వేశారు. హాజరైన 20 మంది వ్యాపారస్తులు బియ్యం, నూకలపై బహిరంగ ధర కంటే ఎక్కువగా ఉండటంతో వేలంపై మొగ్గుచూపలేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని సివిల్ సప్లయ్ డీటీ వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు అప్పలనాయుడు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపీ, పీఎంపీలకు హక్కుల కల్పన శుభపరిణామం


సమావేశంలో మాట్లాడుతున్న ప్రైవేటు వైద్యులు

**శ్రీకాకుళం పాత బస్టాండ్:** రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు ప్రభుత్వ పరంగా చట్టబద్ధమైన హక్కులు కల్పించేందుకు నిర్ణయించడం శుభపరిణామమని కమ్యూనిటీ పారామెడికల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం డివిజన్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు పీఎస్ఆర్ గుప్తా, లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి కామినేని శ్రీనివాసరావు సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైద్యులకు శిక్షణతో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. సమావేశంలో పి.రమేష్, పి.డి.ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# నిధులున్నా నిర్లక్ష్యమే..!

- రాజకీయ చదరంగంలో 'ప్రభుత్వ జూనియర్ కళాశాల'
- రూ.2కోట్లు మంజూరైనా పనులు జరగకుండా అడ్డుకున్న నాయకులు
- శిథిల భవనాలు, రేకుల షెడ్‌లోనే చదువులు



ఆరుబయట చదువుతున్న కళాశాల విద్యార్థులు, (ఇన్‌సెట్లో) వంశధార నదీ సంగమం వద్ద క్యారేజీలు కడుగుతున్న విద్యార్థులు

గార:

పోర్టు కళింగపట్నంలోని కోకావారి ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజకీయ చందరంగంలో చిక్కుకుంది. గతంలో 120 మంది కంటే ఎక్కువగా ఉండని ఈ కళాశాలలో నాణ్యమైన బోధన కారణంగా ఇప్పుడు ఏకంగా 412 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే వసతులు మాత్రం అంతంతమాత్రమే. రేకుల షెడ్‌లు, పురాతన డచ్ భవనాల్లోనే చదువులు సాగుతున్నాయి. దీనిపై రెండేళ్ల క్రితం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పరిశీలించి రూ. 2 కోట్లు మంజూరుకు ప్రయత్నించారు. నాబార్డు నిధులు మంజూరయ్యాయని గత ఏడాది ఆగస్టులో ప్రకటన కూడా జారీ చేశారు. తీరా జిల్లా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నాయకులకు ఈ విషయం తెలిసి నిధులు నిలిచేలా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికితోడు పోర్టు కళింగపట్నంలో కళాశాల భవనాలుంటే, పేరు మాత్రం పక్క పంచాయతీ కళింగపట్నం కావడం దీనికి మరింత ఆజ్యం పోస్తోంది. చివరకు తాగేందుకు నీటి సౌకర్యం కూడా ఏ పంచాయితీ వారు ఏర్పాటు చేస్తారో అన్న మీమాంస వచ్చింది. ఇటీవలే జిల్లా కలెక్టరు కళాశాలను సందర్శించి డచ్ భవనాలు తొలగించాలని ఆదేశించారు. కళాశాల అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఇక్కడ 412 మంది విద్యార్థులున్నారు. వారిలో 186 మంది బాలికలే. వీరందరికీ కలిపి ఆరు గదులు మాత్రమే ఉన్నాయి. నీటి సౌకర్యం లేక విద్యార్థులంతా సమీప వంశధార నదీ సంగమంలో క్యారేజీలు కడుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కళాశాలలో అధ్యాపక పోస్టులతో పాటు రికార్డు అసిస్టెంట్, టైపిస్టు, యూడీసీ పోస్టులు సైతం భర్తీ చేయాల్సి ఉంది.

# కన్నుల పండువగా కాళీమాత ఉత్సవం

**శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):** నగరంలోని బొందిలీపురం, పొడుగు నారాయణమ్మ కాలనీ, బాయమ్మతోట ప్రాంతాల్లో మంగళవారం కాళీమాత అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు కస్పా మహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో 600 మంది మహిళలు పాల్గొని పసుపు, కుంకుమలతో ముర్రాటలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ర్యక్రమంలో గ్రామపెద్దలు వాన కృష్ణచంద్, కమిటీ అధ్యక్షుడు అన్నెపు నానాజీ, పతివాడ వెంకటరమణమూర్తి, కొమ్ము రాములు, కొమ్ము రమణమూర్తి, మండా నాగేశ్వరరావు, మాధవరావు, టంకాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ముర్రాటలతో వెళ్తున్న భక్తులు

## రక్తదాతలే స్ఫూర్తి ప్రదాతలు


రక్తదానం చేస్తున్న చిరంజీవి అభిమాని

**శ్రీకాకుళం సిటీ:** రక్తదాతలే స్ఫూర్తిప్రదాతలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. మెగాస్టార్ చిరంజీవి 62వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌క్రాస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 100 మంది అభిమానులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు తైక్వాండో శ్రీను, డీఎంహెచ్ఓ తిరుపతిరావు, డీసీసీ అధ్యక్షుడు డోల జగన్, శ్రీకాకుళం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చౌదరి సతీష్, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు, చిరంజీవి అభిమానుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వి.నర్సింహం తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ ర్యాంకర్ రోణంకికి సన్మానం


గోపాలకృష్ణను సన్మానిస్తున్న ఎన్‌సీఎస్ యాజమాన్యం

**శ్రీకాకుళం:** ఐఏఎస్ 3వ ర్యాంకర్ రోణంకి గోపాలకృష్ణకు మంగళవారం పీఎన్‌కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, బలివాడ మల్లేశ్వరరావు, డైరెక్టర్ పి.రమాకుమారి, పి.శ్రీకాంత్, శ్రీదేవి, కో–ఆర్డినేటర్ మూర్తి పాల్గొన్నారు.

## ఎం.బుక్‌లో నమోదు తప్పనిసరి

**గార:** ఉపాధి హామీ పనులు చేసేటప్పుడు తప్పనిసరిగా ఎం.బుక్‌లో నమోదు చేయాలని ఉపాధి హామీ క్లస్టర్ ఏపీడీ శైలజ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మస్తర్లు, పేమెంట్ ఆర్డర్లు విధిగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ పక్కి కాంతారావు, ఏపీఓ సీహెచ్ నారాయణరావు, నారం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఓల సస్పెన్షన్ అన్యాయం


మాట్లాడుతున్న వీఆర్‌ఓ సంఘ నేతలు

**పాత శ్రీకాకుళం:** రణస్థలం మండలం కోటపాలెం, పిసిని వీఆర్‌ఓలను సస్పెండ్ చేయడం అన్యాయని ఏపీ వీఆర్‌ఓ సంఘం డివిజన్ అధ్యక్షుడు వీఆర్‌ఎల్ శాస్త్రి అన్నారు. ఈ మేరకు మంగళవారం సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వాడ అణువిద్యుత్ పరిహారం విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు ఎటువంటి ఆధారాలు లేకుండా సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని వీఆర్‌ఓ సంఘ నేతలు అప్పారావు, వరలక్ష్మీ, ప్రసాద్, కిషోర్, శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు.

## 150 ఎకరాల్లో సేంద్రియ వరిసాగు



యంత్రంతో నాట్లు వేస్తున్న దృశ్యం

**గార:** మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ అంబటివానిపేటలో మంగళవారం 150 ఎకరాల్లో సేంద్రియ వరిసాగు చేసేందుకు నాట్లు వేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్మాత్మిక సంస్థతో పాటు వ్యవసాయ శాఖ సంయుక్తంగా కొన్ని నెలలుగా సేంద్రియ వ్యవసాయంపై రైతులను చైతన్య పరిచారు. దీనిలో భాగంగా మూడు వరి నాట్ల యంత్రాలతో సాంబమసూరి రకం వరి ఉభాలు వేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి పైలా నవీన్, సర్పంచ్ అంబటి అంబికా చినబాబు, ఆత్మ ఏటీఎం అపర్ణ, మాజీ సర్పంచ్ సాధు వాసుదేవరావు, అంబటి గోవింద, సాదు జయరాందాస్ నాయుడు పాల్గొన్నారు.

సాక్షి
శ్రీకాకుళం | బుధవారం|
ఆగస్టు | 23 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Forest officers, IBPS PO Exam Material, Previous Papers
→ NABARD: Officer in Grade A, Grade B Main Exam Call Letter
→ UG Scholarships 2017 at AICTE, New Delhi

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం



Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు






## మాదిరి ప్రశ్నలు

**1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?**
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

**2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?**
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

**3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?**
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

**4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?**
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

**5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?**
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

**6. కృష్ణానది జన్మస్థానం ఏది?**
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

**7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?**
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

**8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?**
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

**9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?**
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

**10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?**
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

**11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?**
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

**12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?**
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

**13. జతపరచండి.**
**జాబితా-I**
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
**జాబితా-II**
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

**14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?**
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

**15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?**
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

**16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?**
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

**17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?**
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

**18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?**
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

**19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?**
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

**20. 'భీమ' దేనికి ఉపనది?**
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

**21. గోదావరి నదికి మరో పేరు?**
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

**22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?**
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

**23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?**
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

**24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?**
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

**25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?**
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

**26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?**
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

**27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?**
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

**28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?**
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

**29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?**
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

**30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?**
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

**31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?**
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

**32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?**
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

**33. 'లూని' నది జన్మస్థానం ఏది?**
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

**34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?**
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

**35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?**
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

**36. అమరావతి నది ఏ నదికి ఉపనది?**
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

**37. కింది వాటిలో సరికానిది ఏది?**
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది

**38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?**
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

**39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?**
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

**40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?**
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

**41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?**
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

**42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?**
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

**43. కింది వాటిలో సరికానిది ఏది?**
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రాహ్మణి

**44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?**
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

**45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?**
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

**46. చిత్రావతి ఏ నదికి ఉపనది?**
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

**47. కెన్ నది జన్మస్థానం ఏది?**
1) బందార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

**48. కింది వాటిలో సరికానిది ఏది?**
1) కెన్‌నది 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

**49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?**
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

**50. 'నాశ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?**
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

**51. కింది వాటిలో సరికానిది ఏది?**
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

**52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?**
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

**53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?**
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

**54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?**
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

**55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?**
1) కుందేరు 2) సిగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

**56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?**
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

**57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?**
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

**58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?**
1) గంగా 2) సింధూ
3) యమున 4) బ్రహ్మపుత్ర

**59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?**
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

**60. కింది వాటిలో సరైంది ఏది?**
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 3 | 4) 2 | 5) 4 |
| 6) 2 | 7) 3 | 8) 4 | 9) 4 | 10) 1 |
| 11) 4 | 12) 4 | 13) 3 | 14) 1 | 15) 4 |
| 16) 2 | 17) 4 | 18) 3 | 19) 4 | 20) 1 |
| 21) 3 | 22) 3 | 23) 1 | 24) 2 | 25) 1 |
| 26) 4 | 27) 2 | 28) 2 | 29) 3 | 30) 3 |
| 31) 3 | 32) 3 | 33) 4 | 34) 3 | 35) 4 |
| 36) 1 | 37) 3 | 38) 1 | 39) 2 | 40) 1 |
| 41) 3 | 42) 1 | 43) 2 | 44) 3 | 45) 3 |
| 46) 1 | 47) 4 | 48) 2 | 49) 3 | 50) 3 |
| 51) 3 | 52) 2 | 53) 1 | 54) 3 | 55) 3 |
| 56) 2 | 57) 3 | 58) 4 | 59) 2 | 60) 4 |

# What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

## Model Questions

***Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.***

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

**1.** I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

**2.** I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

**3.** I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$


**4.** I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

**5.** I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

**6.** Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

**7.** A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

**8.** Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000




e) None of these

**9.** Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

**10.** Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

**11.** In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

**12.** A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

**13.** A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

**14.** The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

***Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?***

**15.** 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

**16.** 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

**17.** 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

**18.** 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

**19.** 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

## Key & Solutions

**1.** I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

**2.** I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

**3.** I. $2x^5(x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

**4.** I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

**5.** I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

**6.** $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore$ C = 1000
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
***Ans: d***

**7.** A $\Rightarrow \frac{1}{3}$ rd work in 4 days
A $\Rightarrow$ total work in
3 × 4 = 12 days.
B $\Rightarrow \frac{1}{6}$th work in 3days
B $\Rightarrow$ total work in
6 × 3= 18 days
C $\Rightarrow$ half the work in 5 days
C $\Rightarrow$ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
***Ans: c***

**8.** (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% $\Rightarrow$ 12,160
Principle $\Rightarrow$ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

**9.** Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% $\Rightarrow$ 3375
Principle $\Rightarrow$ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

**10.** Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
***Ans: d***

**11.** In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let $x$ ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
***Ans: a***

**12.** 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

**13.** A : B
3 × 4 : 5 × t
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

**14.** Let the cost price of article A = Rs. $x$
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
$\therefore x$ = Rs.500/- ***Ans: c***

**15.** 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore$ ? = (208 + 1) × 5 = 1045
***Ans: a***


**16.** 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore$ ? = 17 + 6 = 23 ***Ans: e***

**17.** $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, ? $= 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore$ ? $= 5^3 = 125$ ***Ans: c***

**18.** 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore$ ? = 12 × 2.5 = 30
***Ans: d***

**19.** 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore$ ? = 25 – 17= 8 ***Ans: b***

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






నాన్నా చెప్పవా?

# ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

## మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




## నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




## లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





## కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



# నవంబర్‌లో అంతర్ ఐటీడీఏ స్పోర్ట్స్ మీట్



క్రీడలను ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీఓ శివశంకర్

- ఐటీడీఏ పీఓ శివశంకర్
- గిరి ఒలింపిక్ ఫైనల్ క్రీడా పోటీలు ప్రారంభం

**సీతంపేట:** నవంబర్ 14న అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సీతంపేటలో అంతర్ ఐటీడీఏ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ అన్నారు. స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన గిరి ఒలింపిక్ ఫైనల్ క్రీడా పోటీలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్ ఐటీడీఏ స్పోర్ట్స్ మీట్‌లో అన్ని ఐటీడీఏలు ఇక్కడకు వచ్చి పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటువంటి క్రీడలు గిరిజన విద్యార్థులకు ఎంతో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ జీవితాంతం గుర్తుండేలా ఏదో ఒక ఆట ఆడుతూనే ఉండాలన్నారు. అలాగే ఈ ఏడాది జాతీయక్రీడా దినోత్సవం, తెలుగుభాషా దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం ఒకే రోజున సెప్టెంబర్ 15న సీతంపేటలో పెద్ద ఎత్తున జరపడానికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అనంతరం రాష్ట్ర గిరిజన క్రీడాభివృద్ధి అధికారి దేవానందం మాట్లాడుతూ ఇటువంటి క్రీడలు రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల్లో జరగాలన్నారు. ఉత్తమ ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేసి స్పోర్ట్స్ అకాడమీలకు పంపిస్తామన్నారు. గుజరాత్‌లో ఖేల్ మహా కుంభ్ పేరిట జరిగే క్రీడా పోటీల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సుమారు రూ. 60 కోట్లతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించడానికి ప్రతిపాదనలు పెట్టామని పేర్కొన్నారు. ఐటీడీఏ ఆవరణలో నిర్మిస్తున్న స్టేడియంను అక్టోబర్ 2 నాటికి పూర్తిచేస్తామన్నారు. స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయనున్నామన్నారు. అనంతరం వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలు హోరాహోరీగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌వీఎం పీవో త్రినాథరావు, డీఎస్‌డీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఈవో గున్ను రామ్మోహన్‌రావు, ఏటీడబ్ల్యూవోలు బల్ల అప్పారావు, మల్లికార్జునరావు, ఐటీడీఏ క్రీడాసాంస్కృతిక సమన్వయకర్త వాసుదేవాచారి, పీడీలు వీఏ భాస్కరరావు, ఎంవీ రమణ, ఆర్‌సీ రెడ్డి, జేజే రెడ్డి, అక్బర్, ఆనంద్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



హోరాహోరీగా సాగుతున్న వాలీబాల్ మ్యాచ్

# జాతీయ బేస్ బాల్ పోటీలకు కరవంజ విద్యార్థిని



కరవంజలో శిరీషాను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ బాలమురళీకృష్ణ, సర్పంచ్ అప్పలనాయుడు

**జలుమూరు:** జాతీయ బేస్ బాల్ పోటీలకు కరవంజ మోడల్ స్కూల్ విద్యార్థిని టెంక శిరీషా ఎంపికయింది. 10వ తరగతి చదువుతున్న శిరీషా ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు కడప జిల్లా జమ్మలమడుగులో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయింది. ఈ మేరకు స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలమురళీ కృష్ణ, పీడీ ఎల్.వినోద్ కుమార్, సర్పంచ్ జుత్తు అప్పలనాయుడు శిరీషాను అభినందించారు. త్వరలో కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జరగనున్న జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున శిరీషా ఆడనున్నట్టు పీడీ వినోద్‌కుమార్ తెలిపారు. కాగా శిరీషా స్వగ్రామం గుగ్గిలి పంచాయతీ గుండువలస. తల్లిదండ్రులు లక్ష్మి, కృష్ణారావు వ్యవసాయ కూలీలు.



# జూడో సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపికలు రేపు

**శ్రీకాకుళం న్యూకాలనీ:** జూడో చిన్నారులు, క్రీడాకారులకు శుభవార్త. జిల్లా జూడో సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 24వ తేదీన జరగనున్నాయని శ్రీకాకుళం జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు మెంటాడ స్వరూప్, ప్రధాన కార్యదర్శి పైడి సునీత తెలిపారు. జలుమూరు మండలం చల్లవానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఎంపికల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. బాలురు 25 కేజీల నుంచి 55 కేజీలు, బాలికలు 20 నుంచి 48 కేజీల మధ్య ఉండాలని స్పష్టంచేశారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులను సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న ఏపీ రాష్ట్ర జూడో బాలబాలికల ఛాంపియన్‌షిప్ పోటీలకు పంపించనున్నట్టు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన బాలబాలికలు తమ జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, మూడు పాస్‌ఫొటోలతో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్: 9440688828 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.



- చిన్నారుల జీవితాల్లో వైరల్‌గా మారుతున్న వీడియో గేమ్స్..
- ఆండ్రాయిడ్ ఫోన్స్‌రాకతో చిన్నారులపై పెరిగిన ఒత్తిడి
- నియంత్రణలో తల్లిదండ్రుల పాత్రే కీలకమంటున్న సైకాలజిస్టులు..
- మేలుకోకుంటే ముప్పే..



పిల్లలు.. సెల్‌లో ఆటలే కదా ఆడుతున్నారని ఊరుకుంటే.. కొద్ది రోజులకు మానసిక దివ్యాంగులుగా మారుతారు.. ఒత్తిడికి గురవుతారు.. భవిష్యత్ అంధకారంగా మారుతుంది.. కొన్ని సార్లు ప్రాణాలు కూడా తీసుకుంటారని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్లలో వీడియోగేమ్‌లు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని.. చదువులకు దూరం చేస్తూ మానసిక, శారీరక వ్యాయామాన్ని దూరం చేసి జీవితాలను ఛిద్రం చేస్తున్నాయని చెబుతున్నారు. వీడియో గేమ్‌లకు పిల్లలను దూరం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని... మేలుకోకుంటే ముప్పు తప్పదంటున్నారు. – శ్రీకాకుళం

# ఆ ఆటలు... ప్రాణాలు తీస్తాయి..!

**బ్లూ** వేల్ చాలెంజ్ గేమ్... ఇది ఒక ఆన్‌లైన్ వీడియో గేమ్. 50 రోజుల పాటు సాగే బ్లూవేల్ ఆన్‌లైన్ గేమ్‌లో చివరి టాస్క్ ఆత్మహత్య చేసుకోవడం. ఈ గేమ్‌లో లీనమై ఇటీవల మహారాష్ట్రలో ఒకరు, పశ్చిమబెంగాళ్‌లో మరొక పాఠశాల విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ తరహా వీడియో గేమ్‌లు చిన్నారులపై ఎంతటి ప్రభావం చూపుతున్నాయో ఈ రెండు ఘటనలే నిదర్శనం. కాసేపు వినోదం కోసం ఆడే ఆటలు మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఇటీవల చోటుచేసుకున్న ఈ ఘటనలతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయినా వారి పిల్లల సంతోషాన్ని కాదనలేక తప్పనిసరి పరిస్థితుల్లో వాటి నియంత్రించడంలో విఫలమవుతున్నారు. మానసిక వైద్యులు మాత్రం ఈ తరహా పరిస్థితుల నుంచి పిల్లలను దూరంచేయకుంటే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు.

### వైరల్‌గా మారుతున్న వీడియో గేమ్స్..

అందుబాటులోకి వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం అదే స్థాయిలో మానవమనుగడకు ముప్పుగా పరిణమిస్తోంది. వయస్సు, లింగభేదంతో తేడా లేకుండా అందరినీ ప్రభావితం చేస్తోంది. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన విద్యార్థుల జీవితాలను వీడియో గేమ్‌లు ఛిద్రం చేస్తున్నాయి. గతంలో ఈ తరహా గేమ్స్ కేవలం ధనిక వర్గాలకే పరిమితం కాగా... ప్రస్తుతం అందరి వద్ద హస్త భూషణంగా మారిన ఆండ్రాయిడ్ ఫోన్‌లతో ఈ సంస్కృతి మరింత పెరిగింది. ఒకసారి ఆడితే చాలు మనకు తెలియకుండానే బానిసలైపోవడం ఖాయం. ఇంట్లో ఖాళీగా ఉండే ఆండ్రాయిడ్ ఫోన్‌లలో వింత వింత వీడియో గేమ్స్‌ను డౌన్‌లోడ్ చేస్తున్న చిన్నారులు వాటిలో పూర్తిగా నిమగ్నమైపోతున్నారు. చివరికి ఆహారం తీసుకునేందుకు విముఖత చూపే స్థాయికి దిగజారిపోతున్నారు. తాజాగా ఇంటర్నెట్‌ను అనుసంధానం చేస్తూ అందుబాటులోకి వచ్చిన ఆన్‌లైన్ వీడియో గేమ్‌లు మరింత ప్రమాదకారిగా మారాయి. ఒక్కసారి అలవాటు పడితే రోజుల తరబడి అదే ధ్యాసలో పిల్లలు ఉండిపోతున్నారు. తక్కువ మొత్తానికే రోజుల తరబడి ఇంటర్నెట్ వాడుకునే అవకాశం కల్పించడంతో తల్లిదండ్రులు అంతగా పట్టించుకోవడం లేదు.

ఇదే అదునుగా ఇంట్లో చిన్నారులు నెట్‌కు అనుసంధానమై గేమ్స్ భూతంలో చిక్కుకుంటున్నారు. ఇలా రెండో తరగతి చదువుతున్న పిల్లల నుంచి ఇంటర్మీడియెట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వరకు ఈ తరహా ఉచ్చులో చిక్కుకుంటున్నారు. మధ్యతరగతి, ధనిక వర్గాలన్న బేధం లేకుండా ఈ సంస్కృతి పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

### తల్లిదండ్రులే చెక్ చెప్పాలి...

వీడియో గేమ్స్‌నుంచి చిన్నారులు, విద్యార్థులను దూరం చేయడంలో తల్లిదండ్రుల పాత్రే కీలకమని సైకాలజిస్టులు పేర్కొంటున్నారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఆడే చాలా రకాల క్రీడలు ఆడేందుకు ఉన్నా... పాశ్చాత్య సంస్కృతిలో అందుబాటులోకి వచ్చిన వీడియేగేమ్‌ల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని చెబుతున్నారు. కేవలం తమ పిల్లల విద్యాభివృద్ధిపైనే కాకుండా వారి అభిరుచులు, అలవాట్లపై దృష్టి సారించి బహిరంగ క్రీడల్లో ప్రోత్సహించాలని కోరుతున్నారు. దీనివల్ల పిల్లల్లో మానసిక ఉల్లాసం పెరిగి చదువులో ఏకాగ్రత పెరుగుతోంది. ప్రతిరోజు వ్యాయామం చేయించడం, శారీరక ఆలస ఉంటే క్రీడల్లో ప్రోత్సహించడం చేయాలి.

- చిన్నతనంలో కదలకుండా ఒకే చోట కూర్చుని ఆడే వీడియో గేమ్స్ వల్ల ఆరోగ్యపరంగా తీవ్ర దుష్పరిణాలు సంభవిస్తాయి.
- మానసికంగా.. శారీరకంగా ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది.
- కండరాలు అభివృద్ధి తగ్గిపోతుంది.
- నరాల వ్యవస్థ దెబ్బతింటుంది.
- నెక్‌పెయిన్, అర్థరైటిస్, వీక్‌నెస్ వంటి రోగాలు వ్యాప్తి చెందుతాయి.
- కణజాలం పునరుత్పత్తి తగ్గిపోతుంది.

### వీడియో గేమ్స్‌తో దుష్పరిణామాలు ఇవే...

- ఉత్సాహం తగ్గిపోయి.... నిరుత్సాహం ఆవహిస్తుంది.
- నిద్ర పట్టకపోవటం వంటి సమస్యలు తలెత్తడంతో పాటు నిద్రలో ఇవే ఆలోచనలు వెంటాడుతుంటాయి.
- జ్ఞాపకశక్తిని కోల్పోతారు. ఏకాగ్రత దెబ్బతింటుంది. చివరికి ఏం చేస్తున్నారో తెలియని అయోమయ స్థితికి చేరుకుంటారు.
- పక్కన్న కూర్చున్న వారిని సైతం పట్టించుకోరు. దీంతో మానవ సంబంధాలు దెబ్బతింటాయి.
- ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది.కోపం, ఉద్రేకం అధికమవుతాయి.

### సంప్రదాయ క్రీడల్లో ప్రోత్సహించాలి...



ప్రస్తుతం తల్లిదండ్రులు కేవలం చదువు, ఉద్యోగంపైనే దృష్టి సారిస్తున్నారు. తమ పిల్లలు బాగా చదువుతున్నారా...? లేదా...? అన్నదే కాకుండా వారి అలవాట్లను పరిశీలించాలి. ప్రధానంగా వీడియో గేమ్‌లు ఆడే చిన్నారుల్లో మార్పు తీసుకురావాలి. ప్రస్తుతం వీడియే గేమ్స్ ఆడే కల్చర్ బాగా పెరిగింది. పిల్లలు ఇంట్లోనే ఉంటూ ఆడుకుంటారు కదా అని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఒక్కసారి ఈ గేమ్ ఆడేందుకు అలవాటు పడితే వారిని అంత వేగంగా బాహ్య ప్రపంచంలోకి తీసుకురాలేం. ఇంట్లో ఉన్నది కొద్ది సమయమే అయినా మన సంస్కృతికి సంబంధించిన క్రీడల్లో ప్రోత్సహించాలి.

– ఎం.మురళీధరరావు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

### మానసిక సమస్యలు ఉత్పన్నం



పూర్తిగా మెదడుకు సంబంధించి వీడియో గేమ్స్‌ను ఆడటం వల్ల చిన్నారులు తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా మానసికంగా బలహీనంగా మారుతారు. చిన్న వయస్సులోనే దృష్టి లోపం వస్తుంది. తలనొప్పి వంటి వ్యాధులు అనుబంధ క్రమంలో వ్యాప్తి చెందుతాయి. మానసికంగా సమస్యలు కొనితెచ్చుకోవటం వల్ల చదువులో వెనుకబడతారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న వారికి కౌన్సెలింగ్ ఇప్పించి వారి అలవాట్లను మారేలా చేయాలి. లేకపోతే బ్లూ వెల్‌గేమ్ తరహా పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలి.

– ఎస్.సూర్యనారాయణ, సైకాలజిస్టు

# సృజనకు సత్కారం

- డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్-2017 అవార్డుల పోటీ
- ఆన్‌లైన్‌లో ఎంట్రీలు పంపేందుకు 31 ఆఖరు తేదీ

నరసన్నపేట:

**బా**లలు తమ సృజనాత్మకతను, సరికొత్త ఆలోచనలను ఆవిష్కరించేందుకు నేషనల్ ఇన్నోవేషన్(ఎన్ఐఎఫ్) అవకాశం కల్పిస్తోంది. దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్–2017 పేరిట జాతీయ స్థాయి అవార్డులు అందించనున్నారు. ఈ వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

### కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అనేది కేంద్ర సాంకేతిక శాఖకు చెందిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. ఇది హనీబీ నెట్‌వర్క్, ఎస్ఆర్ఐఎస్టీ, సీబీఎస్సీ సహకారంతో పోటీలు నిర్వహిస్తోంది. 2008 నుంచి ఈ సంస్థ పోటీలు నిర్వహిస్తోంది. గత తొమ్మిదేళ్ల కాలంలో 201 అవార్డులు ప్రదానం చేశారు. ఈ కాలంలో 1.55 లక్షల ఎంట్రీలు వచ్చినట్లు వెబ్‌లైట్ ద్వారా తెలుస్తోంది.

### కలాం జయంతి సందర్భంగా..

ఏటా అక్టోబర్ 15న అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని పిల్లల సృజనాత్మక, వినూత్న ఆవిష్కరణల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆ రోజు ఈ అవార్డులు పొందిన ప్రాజెక్టులు, ఆలోచనలు, ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుంది.



ఎన్ఐఎఫ్ వెబ్‌సైట్ ముఖ చిత్రం

### అవార్డుల లక్ష్యమిదే..

- ప్రతి విద్యార్థిలో సృజనాత్మకత దాగి ఉంటుంది. కానీ వారు మౌలిక ప్రశ్నలు వేయడాన్ని ఎందుకు ఆపాలి, పాత ప్రాజెక్టులు ఆలోచనల్లోనే ఎందుకు ఉండాలి. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను పెంచి సామాజిక నాయకులుగా ఎదిగేలా చేయడం కార్యక్రమం ఉద్దేశం.
- విద్యార్థుల కుటుంబాలు, ఇరుగు పొరుగు, అలాగే సామాజికంగా వెనుకబడిన వారి సమస్యలను పరిష్కరించే ఆలోచనలు బాలలు చేయగలగాలి. సంప్రదాయక విజ్ఞానాన్ని, విధానాలను నేర్చుకునేందుకు ప్రోత్సాహమివ్వాలి. ఈ లక్ష్యంతోనే పోటీలు నిర్వహిస్తున్నారు.

### వీరే అర్హులు..

- పోటీల్లో 12 వ తరగతి విద్యాస్థాయి వరకూ లేదా 17 సంవత్సరాల వయసు గల బడి లోని విద్యార్థులు లేదా బడి వెలుపల పిల్లలు పాల్గొనే అవకాశం ఉంది. సైన్స్ విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు.
- విద్యార్థులు వారి సొంత సృజనత్మక ఆలోచనలను, ఆవిష్కరణను పంపాలి. ఎంట్రీలను ఈ నెలాఖరులోగా అందజేయాలి. అన్ని విద్యా సంస్థల్లోని విద్యార్థులు పాల్గొనవచ్చు. ఒకరు ఎన్ని ఆలోచనలు. ఆవిష్కరణలు అయినా పంపవచ్చు. బృందాలుగా కూడా సమర్పించవచ్చు.
- ఈ నెల 31 లోపు గడువు తర్వాత వచ్చే ఎంట్రీలను వచ్చే సంవత్సర పోటీలకు పరిగణనలోకి తీసుకుంటారు.

### ఆన్‌లైన్‌లో ఎంట్రీలు ఇలా...

- నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా అధికార వెబ్‌సైట్ ఎన్ఐఎఫ్.ఓఆర్‌జీ.ఇన్ అనే వెబ్‌సైట్ లో లాగిన్ అవ్వాలి.
- కనిపించే ముఖ చిత్రంలో కింది భాగంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్ కాంపిటేషన్ అనే కాలం క్లిక్ చేయాలి.
- కనిపించే విండోలో సబ్మిట్ బటన్ క్లిక్ చేస్తే అక్కడ ఇగ్నైట్/ఇన్‌స్పైర్ మానిక్ అనే ట్యాగుల్లో ఇగ్నైట్ క్లిక్ చేయాలి.
- అక్కడ మీ వివరాలు, మీ ఐడియా నమోదు చేయాలి. మీ ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలు అప్‌లోడ్ చేయాలి. పక్కనే ఉన్న క్యాప్చ్ కోడ్ నమోదు చేసి సబ్‌మిట్ క్లిక్ చేయాలి.
- మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ సందర్శించండి. 2008 నుంచి 2016 వరకూ పొందిన అవార్డులు వారి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు. దీని ద్వారా పోటీల్లో పాల్గొనేవారికి ఓ అవగాహన ఉంటుంది.

# కాలం చేసిన గాయం



రాజుల కాలంలో వారి తల్లిదండ్రులు నిర్మించిన భవంతి



శిథిలావస్థకు చేరుకున్న భవంతి



బస్టాండ్‌లో పనికోసం దీనంగా కూర్చున్న రేణుక

**వజ్రపుకొత్తూరు రూరల్:** పై చిత్రంలోని భవంతి చూశారా. రాజుల కాలంలో దర్జాగా నిర్మించిన ఈ ఇంటికి ఆ పక్క చిత్రాల్లో కూలి పనులు చేస్తున్న వారే యజమానులు. కాలం చేసిన గాయం ఏ స్థాయిలో కుటుంబాలను దిగజార్చేస్తుందో చెప్పడానికి వీరే ఉదాహరణ. వజ్రపుకొత్తూరు గ్రామానికి చెందిన శేఖర్, రేణుక,ప్రభాకర్, జ్యోతిలది దీనగాథ. వీరి తల్లిదండ్రులు కదంబాల చిరంజీవి, సరోజినిలకు నలుగురు సంతానమైతే శేఖర్, రేణుకలు చిన్నవారు. చిరంజీవి బిళాయిలోని స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం చేసేవారు. దీంతో వీరి బాల్యం చాలా హాయిగా గడిచిపోయింది. మానసిక వైకల్యం ఉన్నా ఏ సమస్యా లేనట్టుగానే వీరిని తల్లిదండ్రులు చూసుకున్నారు. కానీ అదే సమయంలో తల్లిదండ్రులిద్దరూ చనిపోవడంతో వీరి బతుకు మారిపోయింది. కొద్దికాలం బిళాయిలో బంధువుల ఇంటి వద్ద ఉండి అనంతరం స్వగ్రామానికి చేరుకున్నారు. ఆదరించే వారు లేకపోవడంతో శ్రమనే నమ్ముకున్నారు. నలుగురు సంతానంలో పెద్ద కుమారుడు ప్రభాకర్ స్థానికంగా ఉన్న మద్యం షాపులో పనిచేస్తున్నాడు. మరో కుమారుడు శేఖర్ చిన్న చిన్న వెల్డింగ్ షాపుల్లో పనిచేసుకుంటున్నాడు. జ్యోతి ఇంటి దగ్గర ఉంటుంది. రేణుక వజ్రపుకొత్తూరులో ఉన్న కిరాణాషాపులు, ఇళ్లకు సామాన్లను మోసుకెళ్తూ ఆ డబ్బుతో బతుకుతున్నారు. వైకల్యాన్ని లెక్క చేయకుండా కష్టాన్ని నమ్ముకుని వీరు బతుకు బండి లాగుతున్నారు. శేఖర్‌కు మాత్రమే వివాహం కాగా మిగిలిన వారు ఆ భాగ్యానికి కూడా నోచుకోలేదు. ఒకప్పుడు రాజభోగాలు అనుభవించినా కాలం చేసిన మాయ వారి బతుకులనిలా మార్చేసింది. వీరి స్వగ్రామంలో కోటలా ఉన్న భవంతిని చూస్తే ఎవరైనా రాజ వంశీయులని అనుకుంటారు. గతంలో పంట పొలాలు, జీడి తోటలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు అనారోగ్యం పాలవడంతో వాటిని అమ్ముకున్నారు. వీరు బిళాయిలో ఉండేటప్పుడు భవంతిలా కనిపిస్తున్న ఇళ్లు అప్పట్లో మండల అభివృద్ధి కార్యాలయంగా ఉండేది. ప్రస్తుతం భవంతి పై గదులు శిథిలావస్థకు చేరుకొని కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వర్షపు నీటితో తడిచి కింద గదులు సైతం ముద్దవుతూ అవే గదుల్లో వీరు దినదినగండంగా జీవితాన్ని గడుపుతున్నారు.



వాటర్ క్యాన్ మోస్తున్న రేణుక



వెల్డింగ్ పనిచేసుకుంటున్న శేఖర్